బానిస బ్రతుకులు?

మిస్. మధుబాల

నిర్మల్ కుమార్ గ్లాస్‌లోని విస్కీని సిప్ చేసి "మీరు డాక్టర్ ఆచార్య పేరు విన్నారా?" తన ఎదురుగా వున్న వాళ్ళను చూస్తూ గంభీరంగా అడిగాడు.

"ఎవరు?" సిరోవ్ అడిగాడు "బాలిస్టిక్ ప్రొఫెసర్.."

"అవును, అతని విషయమే నేనడుగుతున్నది," నిర్మల్ కుమార్ సిరోవ్ మాటలను మధ్యలోనే ఆపుతూ అన్నాడు.

"యస్," ఈసారి మేజర్ హేవార్త్ అన్నాడు.

"అయితే మీకు ప్రొఫెసర్ రాఘవేంద్ర ఆచార్య యావత్ప్రపంచంలో, బాలిస్టిక్, మరియు బాలిస్టిక్ మిస్సైల్ యొక్క హైయర్ మాథమెటిక్స్‌లో, అధారిటి అతనిదే నన్న విషయం తెలిసే వుంటుంది. ఆయనకు డెబ్భయి ఏళ్లుపై

బడ్డా ఆయన మేధస్సు మొక్కపోలేదు. ఒకసారి ఆయన ఒక సైన్స్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ ప్రతి వ్యక్తికీ, తన మనస్సుకి నచ్చే పని చేయాల్సిన అధికారం వుందనీ, దేశం ఆ విషయం ఒప్పుకోనంత మాత్రాన అతను తన అభిప్రాయాలను చంపుకోవాల్సిన అవసరంలేదని చెప్పాడు.'' నిర్మల్ కుమార్ ఆగాడు.

''అంటే?''

''అంటే నీవు చేసే ఒక పని, దేశానికి క్షేమకరం కాక పోవచ్చు. అంతమాత్రంచేత అతనా పనిని వదిలేయాల్సిన అవసరంలేదని ఆయన అన్నారు.''

''ఒహ్హో!''

''అసలు ప్రొఫెసర్ తన అభిప్రాయాన్ని తికమకగా చెప్పాడు. కాని ప్రపంచం,అతని మాటలను మరో విధంగా అర్థం చేసుకుంది. ఆయన ఆ అభిప్రాయాన్ని వెల్లడించిన ఒక వారం రోజులలోపలే ఒక చైనా ఏజెంట్ ఆయన్ని కలుసుకుని, ఒకవేళ ఆయన చైనాకు తన ప్రయోగ ఫలితాలు అందించగలిగితే, చైనా చాలా సంతోషిస్తుందనీ ఆశ పెట్టాడు.''

''ప్రొఫెసర్ దానికేమని జవాబిచ్చారు?'' మేజర్ హోవార్త్ అడిగాడు.

''ఆయన ఆ చైనా ఏజెంటుని, నానామాటలు అని, తన దృష్టిలో, చైనాదేశమంతటి కుటిలరాజనీతి గల దేశం ఇంకొకటి లేదని, తను ఆ అభిప్రాయం వెల్లడించినంత మాత్రాన తను భారతదేశాన్ని వదిలిపెడతానని అనలేదు అన్నాడు.''

''ప్రొఫెసర్ ఇలా అన్నారని మీకెలా తెలుసు?'' ఈ సారి సిరోవ్ అడిగాడు.

''ఆయన తన అభిప్రాయాన్ని వెల్లడించిన తరువాత

ఇలాంటిదేదో జరుగుతుందని భారత ప్రభుత్వానికి అనుమానం వుండింది. అందుకని, మేం ఆయన్ని ఒక కంట కనిపెడుతూనే వున్నాం."

"ఊఁ!"

"ఆ సంఘటన తరువాత మేం ప్రొఫెసర్ విషయంలో సంతృప్తిపడి, ఆయన్ని కనిపెట్టటం మానేశాం కాని, ఒక వేళ మే మాయన్ని కనిపెట్టివున్నా అంతగా లాభించేది కాదేమో!"

"ఎందుకని?"

"చెప్తాను" అంటూ నిర్మల్ కుమార్ చెప్పసాగాడు—

"ప్రొఫెసర్ చైనా ఏజెంటుని కలిసి మాట్లాడిన తరువాత ఈ సంఘటన జరిగింది. ప్రొఫెసర్ గారి శ్రీమతి మిసెస్ ప్రసూనాంబగారు, ఆయన పదిహేనేళ్ళ కుమారుడు మధుకర్, స్విట్జర్లాండ్ చూడ్డానికి బయలుదేరారు. ప్రొఫెసర్ కూడా వారితో బయలుదేరాల్సింది. కాని చివరి క్షణాలలో ఆయనకు అతిముఖ్యమయిన పనులుండటంవల్ల మూడు రోజుల తర్వాత తను వాళ్ళని కలుస్తానని తన పరివారాన్ని పంపించారు. స్విట్జర్లాండ్ లో ఆ తల్లీ కొడుకులు ఒక హోటల్లో బసచేశారు. మూడు రోజుల తర్వాత ప్రొఫెసర్ ఆచార్య తన పని పూర్తి చేసుకుని స్విట్జర్లాండ్ చేరుకున్నారు కాని, ఆసరికి ఆయన భార్య, కుమారుడు మధుకర్ అక్కణ్నుంచి మాయమయ్యారు."

"ఎలా?"

"ప్రొఫెసర్ భార్యా పిల్లలిద్దర్నీ చైనీయులు మాయం చేశారు."

"యస్; దేర్ యీజ్ ఎ పాజిబులిటీ" సిరోవ్ అన్నాడు. "స్విట్జర్లాండ్ నుండి ఆస్ట్రియా చేరుకోవడం పెద్ద కష్టమేమీ కాదు. రాత్రి సమయంలో 'కాన్స్టాన్స్' కాలువద్వారా,

చిన్న మోటార్ బోట్‌లో కాని, పడవల్లోకాని బయలుదేరి సులువుగా ఆస్ట్రియా చేరుకోవచ్చు."

"వాళ్లు స్విట్జర్‌లాండ్ నుండి ఎలా మాయమయ్యారో మాకు తెలియదు. ఒక విషయం నిశ్చయంగా తెలిసింది."

"ఏమిటది?"

"ప్రొఫెసర్ ఆచార్య తన పరివారం బసచేసిన 'మెట్రో' హోటల్ చేరుకున్న అర్ధగంటకంతా చైనీయులు ఆయన్ని కలిసి, తను వెంటనే ప్రపంచదృష్టినుంచి తప్పుకుని ఐరన్ కర్టెన్ వెనక్కి వెళ్ళకుంటే, ఆయన భార్యాపిల్లలు ఆయనకు దక్కరని బెదిరించారు. వాళ్ళు చెబుతున్నది నిజమేనని, అర్థంచేసుకోలేనంతటి మూర్ఖుడుకాడు ప్రొఫెసర్. తత్ఫలితంగా, ఆయన స్వయంగా వెళ్ళి చైనీయుల చేతుల్లో ఇరుక్కున్నాడు" నిర్మల్‌కుమార్ ఆగాడు.

"ఇప్పుడు మీరు ఆయన తిరిగి రావాలని కోరుకుంటున్నారు. అంతేనా?" సిరోవ్ అడిగాడు. అతని పెదవులపై పేలవమయిన మందహాసం వెలిసింది.

"మరి ఆయన భార్యా, కొడుకు?" మేజర్ హేవార్డ్ అన్నాడు.

"ఆయన పరివారాన్ని విడిపించకుండా ప్రొఫెసర్‌ని విడిపించడమనే ప్రశ్నలేదు. తన భార్యనూ, కొడుకునీ, చైనీయుల చేతుల్లో వదిలి, అతను మీ వెంటరావడమే అయితే, మొదలే అతను చైనీయుల చేతుల్లో చిక్కేవాడు కాదు."

"అదీగాక పెకింగ్ ఇక్కడికి కొన్ని వేల మైళ్ళ దూరముంది. మీరు నేరుగా పెకింగ్ చేరుకోక ఇక్కడికి, హంగరీ రాజధాని 'బుడాపెస్ట్'కి రావల్సిన అవసరమేముంది?" సిరోవ్ అడిగాడు.

"ఇప్పుడు సమస్య ప్రొఫెసర్ భార్యనూ, కొడుకునూ

విడిపించటంకాదు. ప్రొఫెసర్‌ను విడిపించడం" నిర్మల్ కుమార్ నిర్ణయాత్మకంగా అన్నాడు. "దాని కోసం నేను పెకింగ్ కూడా వెళ్ళనక్కరలేదు. ప్రొఫెసర్ ఇక్కడ, బుడాపెస్ట్‌లోనే, నా అనుమానం నిజం అయితే, ఇప్పుడు మనమున్న స్థలంనుండి మూడుమైళ్ళ పరిధిలోనే ఎక్కడో ఉన్నాడు."

నిర్మల్ కుమార్ మాటలు విన్న సిరోవ్, మేజర్ హోవార్త్‌లు తమ ఆశ్చర్యాలను అణచుకోలేకపోయారు.

"ఇక్కడా! బుడాపెస్ట్‌లోనా!!" ఇద్దరూ ఒకేసారి అడిగారు.

"అవును."

"మీకు గ్యారెంటీగా ఆ విషయం తెలుసా?"

నా ఛీఫ్ మాస్టర్‌కి ఈ విషయం గ్యారెంటీగా తెలుసు. అందుకే ఆయన నన్నిక్కడికి పంపారు."

సిరోవ్ ఒకసారి తన కుర్చీలో అటు ఇటు కదిలాడు. తరువాత అతను మేజర్ హోవార్త్ వైపు తిరిగి "ఈ విషయం నీకేమయినా తెలుసా?" అడిగాడు.

"నో; నెవర్" హోవార్త్ అన్నాడు. "ఇంతవరకు అటువంటిదేమీ వినలేదు. హంగరీ సీక్రెట్ పోలీస్ సర్వీస్‌లో మేజర్‌గా వున్న నాకే ఈ విషయం తెలియదంటే ఆశ్చర్యంగా వుంది."

మేజర్ హోవార్త్ హంగరీ సీక్రెట్ పోలీస్ సర్వీస్‌లో మేజర్‌గా వుంటున్నాడు. హంగరీలోని సామ్యవాద సిద్ధాంతాలతో విసుగెత్తిన అతను రెజిస్టెన్స్ మూమెంట్‌కి నాయకుడయిన సిరోవ్‌తో చేయి కలిపాడు. ఒకవైపు అక్కడ మేజర్‌గా వుంటూనే అక్కడి విషయాలన్నీ సిరోవ్‌కి అందిచేవాడు.

మేజర్ హోవార్త్ పంపిన సూచనలవల్లనే సిరోవ్

ఎన్నోసార్లు హంగరీ పోలీసుల కబంధహస్తాలలో చిక్క-కుండా తప్పించుకున్నాడు. రెజిస్టెన్స్ మూమెంట్ కి ఎవరో నాయకు డున్నాడని హంగరీ పోలీసులకు తెలుసు కాని, ఆ నాయకుడెవరో అతని పేరేమిటో ఎవరికీ తెలియదు.

మేజర్ హేవార్డ్ భారతదేశంలోని 'సాడ్' సంస్థ అధిపతి అయిన 'మాస్టర్' రెండవ ప్రపంచ యుద్ధంలో స్నేహితులయ్యారు. మాస్టర్, హేవార్డ్ తనకు సహాయం చేయగలడన్న నమ్మకంతోనే తన ఏజంటు నిర్మల్ కుమార్ ని హంగరీకి పంపాడు.

నిర్మల్ కుమార్ హంగరీలో సిరోవ్ నీ, మేజర్ హేవార్డ్ నీ, వారి సహచరులయిన సాండర్, జూలీ, ఇమర్ లని కలుసుకున్నాడు.

జూలీ, ఇమర్, సాండర్ లు ఆ స్థావరాన్ని కాపలా కాస్తుండగా, నిర్మల్ కుమార్ అసలు విషయాన్ని సిరోవ్, హేవార్డ్ లకు చెబుతున్నాడు.

“ఒక వారంలోగా ఈ విషయం ప్రపంచమంతటికీ తెలుస్తుంది” నిర్మల్ కుమార్ చెప్పుకుపోసాగాడు. “ఈ వారం రోజుల్లో ప్రొఫెసర్, ఇక్కడ- బుడాపెస్ట్ లో వున్నారనీ ప్రపంచానికి తెలిసిపోతుంది. ఇక్కడ సోమవారంనాడు అంతర్జాతీయ వైజ్ఞానికుల కాన్ఫరెన్స్ మొదలవుతుంది. దానికి ప్రారంభోత్సవం చేసేది ప్రొఫెసర్ ఆచార్య. ఆ కాన్ఫరెన్స్ లో మొట్టమొదటి స్టేట్ మెంట్ ఆయనే చదువుతారు. ఒకవేళ ఆయన అలా చేయకుంటే ప్రొఫెసర్, భార్యా, కొడుకుల చావు తప్పదు.”

కొన్ని క్షణాలు ఎవరూ ఏమీ మాట్లాడలేదు.

సిరోవ్ చాలా సేపటివరకు తన వేళ్ళతో బల్ల అంచులను టకటకలాడిస్తూ వుండిపోయాడు.

"మిస్టర్ నిర్మల్‌కుమార్... మీరు కేవలం ప్రొఫెసర్ ఆచార్యను విడిపిస్తే చాలని అన్నారు కదూ!" సికోవ్ కంఠంలో గాంభీర్యంతోబాటు తీక్షణత కూడా కనిపించింది.

"అవును. ప్రొఫెసర్ భార్య మొదలే భారతదేశం చేరుకుంది. ఆమె సుమారు ఆరువారాల క్రితం చాలా జబ్బుపడింది. తన భార్యకు భారతదేశంలో చికిత్స చేయించాలని ప్రొఫెసర్ మొండిపట్టుపట్టాడు. ప్రొఫెసర్ మొండి పట్టుదల మీకు తెలియదు. అలాంటి వ్యక్తిని సామ్యవాదులు 'టార్చర్' చేసి తమ వైపుకి తిప్పుకోలేరు. ఆయన్ని 'టార్చర్' చేస్తే...ఆయన మొండిపట్టుదలకి, ఆయన మస్తిష్కం నిష్క్రియమయ్యే ప్రమాదం వుంది. తన భార్యను చికిత్సకోసం ఇండియాకు పంపకుంటే తాను వారికే విధంగానూ ఉపయోగపడలేనని, ఆయన స్పష్టంగా చెప్పారు."

"ఇటువంటి సున్నితమయిన పరిస్థితిలోకూడా తన పట్టుదలను నిలబెట్టుకొన్న ప్రొఫెసర్‌ని అభినందించాలి" మేజర్ హేవార్డ్ అన్నాడు.

"ప్రొఫెసర్‌ని మీ రెరుగరు" నిర్మల్‌కుమార్ చెప్పసాగాడు. "ఆయన వయస్సుతో పాటు, ఆత్మవిశ్వాసం, దృఢసంకల్పం, మొండి పట్టుదలకూడా పెరిగాయి. ప్రొఫెసర్ భార్య భారతదేశం చేరుకున్నా ఆయనున్న పరిస్థితిలో మార్పు మీరాదు. చైనీయులు అంతటి మూర్ఖులుకారు. వారి చేతుల్లో రెండు తురుపుముక్కలున్నాయి. మిసెస్ ఆచార్య ఆయన కుమారుడు. అందుకని వాళ్లు మిసెస్ ఆచార్యను ఇండియాకు పంపారు.

"అదీకాక ప్రొఫెసర్ చైనాలో వుండిపోతే, చికిత్స పూర్తయిన తర్వాత, ఆయన భార్య ఎలాగూ భర్తవద్దకు రాక తప్పదు. ఆ విషయం వాళ్ళకు తెలుసు. అయితే ఈవిషయం

రహస్యంగా వుంటుందని వాళ్ళు ఆయనకు చెప్పారు. నేటి రోజు ఆమె ఇండియాలో నేవున్నా ఆ విషయం యావద్భారత దేశంలో అరడజనుమందికంటె ఎక్కువమందికి తెలియదు. ఆమెకు ఆపరేషన్ చేసిన సర్జన్‌కికూడా ఆమె ఎవరో తెలియదు."

"ప్రొఫెసర్ భార్య ఇప్పుడెలావుంది?"

"పూర్తిగా కోలుకోలేదు. కాని, ప్రాణాపాయస్థితి దాటింది. సిద్ధహస్తులయిన భారత సర్జన్లు ఆమెను మృత్యుముఖంనుండి తప్పించారు."

"సరే! ప్రొఫెసర్ భార్య విషయం చెప్పారు. కాని, మధుకర్, ప్రొఫెసర్ కొడుకు విషయం ఏంచేస్తారు. ఈ విషయంలో ఆయన్ని మీరు మోసంచేస్తారా? మీ స్వార్థంకోసం ఆ పసివాడ్ని బలిస్తారా?"

"ప్రొఫెసర్ కొడుకు నిన్నటిదినం స్టేటిన్‌లో వున్నాడు. ఇద్దరు ఏజెంట్లు, అతణ్ని నీడలా వెన్నంటుతున్నారు. రేపు మధ్యాహ్నానికల్లా అతను స్వీడన్‌లో వుంటాడు. స్వీడన్ నుండి ఇరవయినాలుగు గంటల్లోగా అతన్ని మా ఏజెంట్లు భారతదేశం తీసికెళతారు," నిర్మల్‌కుమార్ అన్నాడు.

"మీ ఏజెంట్లపై మీకు చాలా నమ్మకముంది. దాంతో పాటు, ఇతరదేశపు ఏజెంట్లను ఎందుకు పనికిరానివాళ్ళుగా జమకడుతున్నారు. ఒకవేళ మీ ఏజెంట్లు, ప్రొఫెసర్ కొడుకుని, తప్పించలేకపోతే..." మేజర్ హేవార్డ్ అన్నాడు.

"నెవర్; ఇట్ నెవర్ హేపెన్స్ సో;" నిర్మల్‌కుమార్ ధృఢంగా అన్నాడు. "ఎట్టి పరిస్థితిలోనూ మధుకర్ ఎల్లుండికల్లా ఇండియాలో వుంటాడు. పూర్వమే నిశ్చయించబడిన కోడ్ ప్రకారం, ఇండియన్ న్యూస్ బ్రాడ్‌కాస్టింగ్‌లో, అతని విడుదల విషయం నాకు తెలుస్తుంది. ఆ విషయం ధృఢంగా తెలిసిన తరువాతనే నేను; ప్రొఫెసర్‌ని కలు

స్తాను."

"...కాని, ఒక వేళ ప్రొఫెసర్ ఇండియాకి తిరిగి రావడానికి ఇష్టపడకుంటే..."

"ఆయన ఇష్టాయిష్టాలతో పనిలేదు మేజర్. ఆయన ఎట్టి పరిస్థితిలోనయినా ఇండియాకు వచ్చి తీరాల్సిందే."

"వండర్ ఫుల్!" మేజర్ హోవార్డ్ వ్యంగ్యంగా అన్నాడు. "ఒక వ్యక్తి ఇష్టాయిష్టాలతో పనిలేక మీపని మీరు చేసుకుపోతారన్నమాట."

నిర్మల్ కుమార్ ఏమీ మాట్లాడలేదు. తను వచ్చినప్పటికి ఇప్పటికి, అక్కడి వాతావరణం చాలా మారిందని అతను గమనించాడు. వాళ్ళకి పరిస్థితిని క్షుణ్ణంగా చెప్పమని 'మాస్టర్' అతని నాదేశించాడు. అతను అంతా స్పష్టంగా వివరించాడు. ఇక వాళ్ళు సహాయం చేయదలచుకున్నదీ, లేనిదీ నిర్ణయించుకోవాల్సివుంది.

కాని ఒక్కటిమాత్రం అతను అర్థంచేసుకున్నాడు. వాళ్ల సహాయం లేకుండా తను ఒక అడుగు కదిలినా, మరుక్షణం, తను హంగరీ సీక్రెట్ పోలీసుల చేతుల్లో వుంటాడు. అప్పుడే ఒకవ్యక్తి దొంగతనంగా బార్డర్ క్రాస్ చేసి తమ రాష్ట్రంలోకి ప్రవేశించినట్లు వాళ్ళకి తెలిసిపోయింది.

పూర్తిగా అయిదు నిముషాల మౌనం తర్వాత, హోవార్డ్ సిరోవ్ లు ప్రశ్నార్థకంగా ఒకరినొకరు చూసుకున్నారు.

నిర్మల్ కుమార్ శ్వాసకూడా పీల్చకుండా వారి నిర్ణయం తెలుసుకోవడానికి ఆతురత పడుతున్నాడు.

చివరకు సిరోవ్ దృష్టి నిర్మల్ కుమార్ పై నిలిచింది. అతను ప్రతి శబ్దాన్ని తూచితూచి గంభీరంగా చెప్పసాగాడు.

"మిస్టర్ నిర్మల్ కుమార్! ప్రతి ఏజెంటుకీ కర్తవ్యపరాయణత్వం, నిర్దయ, క్రూరత్వం వుంటుంది. నిజమేకాని, మీ దేశవాసులందరూ, మీలాంటివారని నేననుకోను. వాళ్ళ

కూడా మీలాంటివారే అయితే మీకోసం మేం ఒక వేలు కూడా కదపం, కాని; భారతీయుల్లోని మానవత్వం, శాంతి ప్రియత్వం మాకు తెలుసు.

"అహింసాతత్వమంటూ చివరివరకు దాన్నే నమ్ముకుని, చివరికి తనవాళ్ళ చేతుల్లోనే అసువులు పోగొట్టుకున్న గాంధీజీ! పద్దెనిమిదేళ్ళుగా ఇరుగుపొరుగువారు కవ్విస్తూన్నా చిరునవ్వుతో శాంతిహస్తాన్ని చాపిన నెహ్రూజీ! తనను తను కాపాడుకుంటూ, అవసరమయితే శాంతికోసం ప్రాణాలు అర్పించగలమని నిరూపించడానికి శాంతి చర్చలకు తన దేశాన్ని వదలి, 'తాష్కెంట్'లో శాంతికై ప్రాణాలు పోగొట్టుకున్న శాస్త్రీజీ, లంటే మాకెంతో గౌరవం.

"వాటన్నింటికీ తోడు, మీ చీఫ్ 'మాస్టర్' మా మేజర్‌కి మంచి మిత్రుడు. అదీగాక ఒక వృద్ధసైంటిస్ట్ తన చివరి రోజులు, దేశంకాని దేశంలో అపరిచితుల మధ్య గడపడం మాకెంతమాత్రం ఇష్టంలేదు. పరిస్థితి మాచేతిలోంచి దాటి పోకుంటే, భగవంతుడు మా పనులకు తోడుగావుంటే, ఆ ప్రొఫెసర్‌ని క్షేమంగా భారతదేశం చేర్చడానికి సహాయ పడతాం."

2

నిర్మల్‌కుమార్ తృప్తిగా నిట్టూర్చాడు.

నిర్మల్‌కుమార్ సిరోప్ స్థావరంలో ఉండడం మంచిది కాదనీ, ఆ స్థావరాన్ని వారం పదిరోజులుగా ఇద్దరు ఆగంత కులు ఒకకంట కనిపెడుతున్నారని, వాళ్ళు సీక్రెట్ పోలీసులు అయ్యే అవకాశముందని, మేజర్ హోవార్త్, నిర్మల్ కుమార్‌ని, తన అధికారం వుపయోగించి ఒక హోటల్లో బస చేయించాడు. నిర్మల్‌కోసం మరో అధికారి నేతృత్వంలో పోలీసులు ఆ హోటలుని అంతకుముందే సెర్చ్ చేసివెళ్ళారు.

దాంతో నిర్మల్‌కుమార్‌కి సగం బెడద తప్పింది.

ప్రొఫెసర్ ఆచార్య ఏ హోటల్లో బసచేసిందీ కనుక్కొని చెబుతానని వెళ్ళాడు మేజర్ హేవార్డ్.

నిర్మల్ కుమార్ స్నానంచేసి మంచంపై వాలగానే గాఢంగా నిద్రపట్టింది.

ఉదయం లేచేసరికి అతని శరీరమంతా తేలికగా ఉన్నట్లనిపించింది. స్నానాదికాలు ముగించుకుని బ్రేక్ఫాస్ట్ చేశాడు.

ట్రాన్సిస్టర్ అందుకుని అనుకున్న ఫ్రీక్వెన్సీ ప్రకారం ఇండియన్ న్యూస్ వినడానికి ట్యూన్ చేశాడు. వార్తలు చదువుతున్నాడు అనౌన్సర్.

వార్తలు చదువుతూ...అనౌన్సర్ ఎక్కడో ఒకచోట "ఇవాళ రాత్రి...క్షమించండి, ఇవాళ రాత్రికాదు, రేపు రాత్రికి..." అని అనాలి. అదే మధుకర్ క్షేమంగా ఇండియాకు చేరుకున్నాడని అనడానికి గుర్తు.

కాని అనౌన్సర్ అలాంటిదేమీ అనలేదు. ఆ దినమంతా అతను గదిలోంచి బయటకురాకుండా వున్నాడు. భోజనం కాఫీ, టిఫెన్, సిగరెట్లు అన్నీ అతను తన అపార్ట్మెంట్లోకి తెప్పించుకున్నాడు.

ఆ సాయంత్రం అయిదుగంటలకు మేజర్ హేవార్డ్ ఫోన్ చేసి, ప్రొఫెసర్ ఆచార్య త్రీక్రౌన్స్ హోటల్లో రెండవ అంతస్థులో రూం నెంబర్ 59 లో వుంటున్నట్లు చెప్పాడు.

నిర్మల్ కుమార్ ఒక్క క్షణంకూడా వేస్ట్ చేయలేదు. బట్టలు తొడుక్కొని, మోకాళ్ళ క్రిందికి దిగే ట్రెంచ్ కోట్ వేసుకుని, ఫెల్ట్ హాట్ పెట్టుకున్నాడు. తన బెల్జియన్ రివాల్వర్ కి సైలెన్సర్ బిగించి, ట్రెంచ్ కోట్ జేబులో వేసుకున్నాడు.

మేనేజర్ కి ఫోన్ చేసి తనను మరో నాలుగుగంటలవరకు

ఎట్టి పరిస్థితిలోనూ డిస్టర్బ్ చేయవద్దని, టెలిఫోన్ కాల్ గాని మెసెంజర్ కాని రాకూడదని, టీ, కాఫీ, భోజనం పంపించ వద్దని గట్టిగా ఆదేశించాడు.

తరువాత అతను తలుపులకి లోపలినుండి తాళంవేసుకుని ఇతరులని భ్రమింప చేయడానికి లైట్ వేసేవుంచి బాత్‌రూం కిటికీకుండా ఫైర్ ఎస్కేప్ మీదికి చేరుకుని నింపాదిగా మెట్లుదిగాడు.

అయిదు గంటలకు చీకటి దట్టంగా అలుముకుంటుంది. చలి ఎముకలు కొరికేస్తుంది. రోడ్డంతా తెల్లని, మెత్తని దూదిలా మంచు పరుచుకుని వుంది. నడుస్తుంటే కాళ్ళు ఆ మంచులో పిక్కలవరకు దిగబడుతున్నాయి.

నిర్మల్ కుమార్ వంద గజాలు నడిచేసరికి అతని హాటు, కోటు, బూట్లు, తెల్లని మంచుతో కప్పబడిపోయాయి.

మంచు కురుస్తున్న ఆ వాతావరణం అతనికి లాభదాయకంగా వుంది. పైనుండి క్రిందివరకు మంచుతో కప్పబడి పోవటంవల్ల అతని నెవరూ గుర్తించరు. మంచుతో నిండిన రోడ్డుపై ఎలాంటి శబ్దం లేకుండా నడిచిపోవచ్చు. అన్నింటికి మించి, ఈ వాతావరణంలో, పోలీసులు ఎదురుపడే అవకాశం చాలా తక్కువ వుంది.

పది నిముషాల్లోనే అతను 'త్రీక్రౌన్స్' హోటల్ ముందున్నాడు. ఈ ఆపరేషన్‌కి బయలుదేరే ముందు, అతను బుడాపెస్టు మాప్‌ని బాగా స్టడీ చేయటంవల్ల దారి కనుక్కోవడం అతని కేమంత కష్టంకాలేదు.

బుడాపెస్టులో పేరు పడ్డ హోటల్ 'త్రీక్రౌన్స్'. హోటల్ లాబీ మెర్క్యురీ లైట్ల కాంతిలో మిలమిలలాడుతూంది.

ముఖద్వారంవద్ద ఇద్దరు వ్యక్తులు కాపలా వున్నారు. వేస్టు హోల్‌స్టర్‌లో రివాల్వర్లున్నాయి. వాళ్లు పోలీస్ వ్యక్తులని గుర్తించాడు నిర్మల్ కుమార్.

త్రీక్రౌన్స్‌లో తొంభయిపాళ్ళు పనివాళ్ళందరూ పోలీసు వాళ్ళే ననే విషయం మేజర్ ద్వారా అతనికి ముందే తెలుసు.

నిర్మల్ కుమార్ తలవంచుకుని కోటు జేబుల్లో చేతులు పెట్టుకుని హోటల్ ముందునుండి ముందుకి సాగిపొయ్యాడు.

హోటల్‌ని ముందునుండి, ప్రక్కలనుండి గమనించిన నిర్మల్ కుమార్ వెనక్కి చేరుకున్నాడు. వెనుక విశాలమయిన కాంపౌండ్ వుంది. హోటల్ "U" ఆకారంలో వుంది. రెండు వైపులా రెండు బ్లాక్స్ వున్నాయి. క్రింది అంతస్తు, మొదటి అంతస్తుల్లోని కిటికీల్లోంచి వెలుగు రేఖలు బయటకు ప్రసరిస్తున్నాయి. అయినా ఆ వెలుగు కాంపౌండ్‌లోని చీకటిని పారద్రోల లేకపోయింది.

జాగ్రత్తగా రోడ్ క్రాస్ చేసి కాంపౌండ్ గోడను చేరుకున్నాడు. నెమ్మదిగా తలను ఎత్తి లోపలకి తొంగి చూచాడు.

సరిగ్గా అప్పుడే ప్రకాశవంతమయిన టార్చి వెలుగు అతని ముఖంపై పడింది. మెరపులా అతని చేయి కోటుజేబులోని రివాల్వర్ పైకి చేరుకుంది. తను వాళ్ళ దృష్టిలో పడ్డానేమో అనుకున్నాడతను.

కాని; మరుక్షణమే ఆ వెలుగు అతని ముఖంమీది నుండి తప్పుకుని కాంపౌండ్ గోడచుట్టు తిరుగుతూ మాయమయ్యింది. నిర్మల్ కుమార్ చేయి రివాల్వర్ పై వదులయింది.

ఒక సిపాయి భుజంపై కార్బాయిన్‌తో కాంపౌండ్‌లో పహరా ఇస్తూండటం గమనించాడు. అతను యధాలాపంగా టార్చి వెలగించి పరికించాడేకాని, దాని వెలుగు ననుసరించి, అతని దృష్టి పారలేదని తెలుసుకున్నాడు.

అతను కాంపౌండ్‌లో పహరా ఇస్తూ అటువైపు వెళ్ళాడు. హోటల్ బ్లాక్ వైపున్న ఫైర్ ఎస్కేప్ వద్ద ఆగాడా సిపాయి. చేతిలోని టార్చిని వెలిగించి ఫైర్

ఎస్కేప్ మెట్లపై ప్రసరింప చేశాడాతను.

కొంచెం సేపటి తర్వాత వెలుగు మాయమయ్యింది. సిపాయి ముందుకి సాగిపోయాడు.

నిర్మల్ కుమార్ నెమ్మదిగా రెండడుగులు ముందుకి వేసి ఒక్క గెంతుతో కాంపౌండ్ గోడను దూకాడు. దూకిన వెంటనే లేవకుండా దూకిన చోటనే అలాగే అతుక్కుపోయాడు. ఒక్క క్షణం వేచి చూచి ఎటునుండి ఏ విధమయిన ప్రతిక్రియ లేదని నిర్ణయించుకుని, అతను ముందుకి వంగి అలాగే ఫైర్ ఎస్కేప్ వైపు పరుగెత్తాడు.

అతనలా కొద్ది దూరం పరుగెత్తాడో లేదో, ఎలక్ట్రిక్ షాక్ తగిలినట్లుగా ఠక్కున ఆగిపోయాడు. క్షణకాలంలో అతను నేలపై బోర్లా పడుకుని వున్నాడు.

ఫైర్ ఎస్కేప్‌కి కొంచెం దూరంలో మరో సిపాయి గోడకానుకుని నిలబడి వున్నాడు. అతని భుజాలపై లైట్ మిషిన్ గన్ వుంది. చీకటిలో అతను నిర్మల్ కుమార్‌కి కనిపించలేదు. అతని అదృష్టమే అతణ్ని కాపాడింది.

సిపాయి బహుశా సిగరెట్ కాలుస్తూ నిలబడ్డాడేమో! అతని పెదవుల మధ్య వెలుగుతున్న నిప్పురవ్వను చూడకుంటే నిర్మల్ కుమార్ నేరుగా పరుగెత్తి అతణ్ని గుద్దుకునేవాడు.

నిర్మల్ కుమార్, అతనికి ఎదురుగా నాలుగడుగులు దూరంలో మంచుపై పడుకుని వున్నాడు. ఎదురుగా వున్న ఆ సిపాయి దృష్టి ఏ క్షణంలోనయినా, నిర్మల్ కుమార్‌పై పడవచ్చు.

టార్చితో ముందుకి వెళ్ళిన గార్డ్ కూడా 'బ్లాక్' చుట్టు తిరిగి అటే వస్తున్నాడు. నిర్మల్ పరిస్థితి బోనులో చిక్కిన ఎలుకలా అయింది.

వెనక్కి తిరిగి వెళ్ళడంకూడా మృత్యువుని ఆహ్వానించడమే అవుతుంది. ఎదురుగా వున్న గార్డ్ దృష్టి తనపై పడ

వచ్చు.

తను కావాలనుకుంటే ఆ ఇద్దరినీ సులువుగా షూట్ చేయగలడు, కాని, తరువాత వారి శవాలను మాయం చేయడం కష్టం. వాళ్ళు కనిపించకపోతే హోటల్లో కోలాహాలం మొదలవుతుంది.

చుట్టు పరికించిన అతనికి ఎదురుగా వున్న 'బ్లాక్' గోడకు ఒక లాంతరు గుడ్డిగా వెలుగుతూ తగిలించి వుండడం కనిపించింది. నిర్మల్ కుమార్ జేబులోంచి సైలెన్సర్ రివాల్వర్ తీసాడు. రివాల్వర్ని లాంతరు వైపు గురిపెట్టి ట్రిగ్గర్ నొక్కాడు.

'ఫెట్...' అన్న చిన్న శబ్దం...ఆ మరుక్షణమే లాంతరుకున్న గాజు బుడ్డి బళ్ళున పగిలిన శబ్దం వినిపించింది.

ఆ ఇరువురు గార్డ్స్ వులికిపడ్డారు. వాళ్ళ భుజాలపైనున్న ఆయుధాలు వాళ్ళ చేతుల్లోకి చేరుకున్నాయి. సిగరెట్ తాగుతున్న సిపాయి లాంతరు వైపు సాగాడు.

టార్చివాలా అప్పటికే అక్కడికి చేరుకుని, టార్చి వెలుగుని, లాంతరు వున్న గోడపైకి, ఆ చుట్టుప్రక్కల వేసి పరికించసాగాడు.

తన ఎదురుగా వున్న గార్డు బాగా ముందుకి వెళ్ళిపోయాడు. అతని వీపు తనవైపుంది. నిర్మల్ కుమార్ లేచి నిలబడి బుల్లెట్లా ఫైర్ ఎస్కేప్ మెట్ల వైపు పరుగెత్తాడు. నిశ్శబ్దంగా అతను మెట్లు ఎక్కి మొదటి అంతస్తుకి సమానంగా నిర్మింపబడివున్న స్టీల్ ప్లాట్ ఫాంపై బోర్లా పడుకుని కిందికి తొంగి చూడసాగాడు.

"ఏమయింది?" మిషిన్ గన్ వాలా, టార్చివాలాని అడిగాడు.

"మరేంలేదు. లాంతరుకున్న గాజు బుడ్డి వేడెక్కింది. బయటి చలివాతావరణానికి చిట్లిపోయింది."

"ఓహ్!" అంటూ మిషిన్‌గన్‌తో వున్న గార్డు తన గన్‌ని నిర్లక్ష్యంగా భుజంపైకి ఎక్కించుకున్నాడు.

టార్చివాలా మళ్ళీ టార్చిని నలువైపులా త్రిప్పుతూ చూడసాగాడు. ఒకసారి టార్చి వెలుగు నిర్మల్‌కుమార్ వున్న స్థలానికి రెండడుగులు క్రిందుగా వచ్చింది.

నిర్మల్‌కుమారు బల్లిలా ఆ ప్లాట్‌ఫాంకి అతుక్కుపోయాడు.

టార్చి వెలుగు ఆరిపోయింది. ఆ ఇరువురు గార్డ్సు అక్కడే నిలబడి ఏమేమో మాట్లాడుకోసాగారు.

మంచుతో కప్పబడివున్న ఆ స్టీల్ ప్లాట్‌ఫాంపై... నిర్మల్‌కుమార్ శరీరంలోని రక్తం గడ్డకట్ట సాగింది. ఆ చలికి కాళ్ళు, చేతులు కొంకర్లుపోతున్నాయి. పళ్ళు ఎక్కడ టకటక లాడతాయోనని అతను జేబురుమాలు వుండలా చుట్టి నోట్లో కుక్కుకున్నాడు. వాళ్ళు తమలో తాము మాట్లాడుకోవటం చూసి నిర్మల్‌కుమార్ నెమ్మదిగా లేచి రెండవ అంతస్తుకు వెళ్ళే ఫైర్ ఎస్కేప్ మెట్లపైకి చేరుకుని రెండవ అంతస్తుకి చేరుకున్నాడు.

అక్కడినుండి క్రిందికి తొంగిచూశాడు.

తెల్లని మంచుపొగ తప్పితే మరేమీ కనిపించలేదు. ఆ ఎత్తులో, చీకటివల్ల, మంచు పొగవల్ల అతనికి గార్డుకూడా కనిపించలేదు.

అతనికి కొంచెం దూరంలో గాజుఫ్రేం బిగించిన కిటికీ వుంది. అతనక్కడికి వెళ్ళి మంచులో కప్పబడిపోయిన గాజుని తన చేతులతో తుడిచి లోపలకి తొంగిచూశాడు.

అది విశాలంగా వున్న బాత్‌రూం. అక్కడ అప్పుడు ఎవరూ వున్నట్టు లేరు! నిర్మల్‌కుమార్ తన జేబులోంచి కత్తిని తీసాడు. రెండు కిటికీ రెక్కలకి మధ్యనున్న సన్నని

సందులోంచి కత్తిని దూర్చి పైకి లేపాడు. దాంతో మధ్యనున్న హుక్ లేచిపోయింది.

నిశ్శబ్దంగా కిటికీ రెక్క తెరిచి లోపలకు చేరుకుని, కిటికీని తిరిగి మూసేశాడు.

చేతులకి గ్లవ్స్ లేకపోవడం వల్ల చలికి, అతని చేతుల్లోని రక్తం గడ్డకట్టుకుపోయింది. అతను సేరుగా సింక్ వద్దకు వెళ్ళి వేడి నీళ్ళ పంపు వదిలాడు. రెండు క్షణాలలోనే సింక్ వేడినీళ్ళతో నిండిపోయింది. తన రెండు చేతులని ఆ వేన్నీళ్ళలో ముంచాడు.

ఒక్క క్షణం అతనికి బాధ అనిపించింది. ఆ తరువాత హాయిగా వుంది. కొంచెం సేపట్లోనే అతని చేతుల్లో తిరిగి రక్తసంచారం ప్రారంభమయింది.

అతను చేతులని తీసి బేసిన్‌లోని నీళ్ళను వదిలేశాడు. ఒక వైపు బార్‌పై వున్న టవల్ అందుకుని తుడుచుకున్నాడు. అతని చేతుల్లో తిరిగి ప్రాణం వచ్చింది.

బాత్‌రూం లైటార్పి అతను తలుపు తెరిచాడు. తలుపు ఒక కారిడార్‌లోకి తెరుచుకుంది కారిడార్ పొడుగునా తివాచీ పరచి వుంది. కారిడార్‌కి రెండు వైపులా గదులున్నాయి. నిర్మల్‌కుమార్‌కి ఎదురుగా వున్న గదిపై 53 అని వుంది. ఆ ప్రక్క 54 వుంది.

నిర్మల్‌కుమార్ తృప్తిగా నిట్టూర్పు వదిలాడు. తనకి తెలియకుండానే తను ప్రొఫెసర్ ఆచార్య వుంటున్న వింగ్‌లోకి వచ్చాడు. అంతలోనే అతని దృష్టి కారిడార్‌లో ఒక మూలన నిలబడివున్న గార్డ్‌పై బడింది. అతను చటుక్కున తలని లోపలకు లాక్కున్నాడు.

కారిడార్‌లో వున్న గార్డ్ గోడకు ఆనుకుని నిలబడివున్నాడు. అతని భుజంపై కార్బయిన్ వుంది. అతనిడ్యూటీ బహుశా ఆ కారిడార్‌లోనే వున్నట్లుంది. నిశ్చింతగా నిల

బడివున్నాడు.

నిర్మల్ కుమార్ బాత్ రూంలో వున్న డ్రెసింగ్ టేబిల్ పై కూర్చుని సిగరెట్ వెలిగించి ఏంచేయాలా అని ఆలోచించ సాగాడు.

అతని దృష్టిలో పడకుండా ప్రొఫెసర్ గదివరకు వెళ్ళడం అసంభవం. అక్కడి వరకు వెళ్ళాలంటే ముందు గార్డ్ని, అక్కడినుండి కదిలించాలి. మిరుమిట్లుగొలిపే లైట్లకాంతిలో ఆ పొడుగాటి కారిడార్లో అతనితో తలపడడం మూర్ఖత్వమే అవుతుంది.

చివరకు అతనో ఉపాయం ఆలోచించాడు.

అతను సిగరెట్ ఆర్పి ఒకమూలకి విసిరాడు.

బాత్ టబ్ కివున్న వేన్నీళ్ళ పంపుని తిప్పాడు. నీళ్లు బాత్ టబ్ లో పడుతున్నాయి.

నిర్మల్ కుమార్ ఒకట్నొకటిగా తన వంటిపై దుస్తులు విప్పాడు. తరువాత అతను తన నడుముచుట్టు టవల్ చుట్టుకున్నాడు. తన తలను మెడవరకు తడిపి సబ్బు రుద్దుకో సాగాడు.

కొద్దిసేపట్లోనే అతని తల, ముఖం, మెడ సబ్బునురగతో కప్పబడింది. తన వర్ణన ప్రతి సీక్రెట్ పోలీసుకీ చెప్పి ఉంటారని అతనికి తెలుసు.

తరువాత అతను చేతులు తుడుచుకుని ఒకచేత్తో రివాల్వర్ పట్టుకుని, అదికనిపించకుండా దానిపై మరో త్వ్వాలు వేసుకుని బాత్ రూం బయటకువచ్చి గార్డ్ని పిలిచాడు.

గార్డ్ ఉలికిపడి నిర్మల్ కుమార్ వైపు చూశాడు. అతని చేతులు అలవాటుప్రకారం కార్బయిన్ పైకి వెళ్లాయి.

కాని అతను దూరంగా సబ్బునురగతో ఇంచుమించు నగ్నంగావున్న నిర్మల్ కుమార్ని చూడగానే అతని చేతులు యథాస్థానంలోకి చేరుకున్నాయి.

అతనేదో అనడానికి నోరు తెరిచేలోగానే నిర్మల్ కుమార్ తన పెదవులపై ఒక వేలు పెట్టి "ష్" అని మౌనంగా ఉండమని సైగ చేశాడు.

గార్డు సందిగ్ధంగా నిర్మల్ కుమార్ వైపు చూడసాగాడు.

నిర్మల్ కుమార్ వేగంగా చేయూపుతూ అతన్ని రమ్మని సైగ చేశాడు.

అతను ఒక క్షణం తటపటాయించి నిర్మల్ కుమార్ వైపు పరుగెత్తాడు. పరుగెత్తుతూనే భుజానికి వేళ్ళాడుతున్న కార్బైన్‌ని చేతుల్లోకి తెచ్చుకున్నాడు.

"బయట ఫైర్ ఎస్కేప్ మెట్లవద్ద ఒకతనున్నాడు" నిర్మల్ కుమార్ గుసగుసలతో అన్నాడు. "అతను కిటికీ తెరిచి లోపలకు రావడానికి ప్రయత్నిస్తున్నాడు."

"ఈజిట్...?" గార్డు ఆశ్చర్యంగా అన్నాడు. అతని కళ్ళు విస్ఫారితమయ్యాయి. "నువ్వు చూశావా అతణ్ని?"

"అవును; ఆ తరువాతనే నిన్ను పిలిచాను. నాకు భయంగావుంది," నిర్మల్ కుమార్ భయం నటిస్తూ అన్నాడు.

"భయపడక. నేను చూస్తాను."

నిర్మల్ కుమార్ పక్కకు తప్పుకోగానే గార్డు లోపలకు ప్రవేశించి కిటికీవైపు వెళ్ళాడు.

గార్డు కిటికీవైపుకి వెళ్ళగానే నిర్మల్ కుమార్ ఎడమ చేతిలోని రివాల్వర్‌ని కుడిచేత్తో బారెల్ వైపు పట్టుకుని గార్డు కణతపై బలంగా ఒక్కటిచ్చాడు.

గార్డు పాపం! కిక్కురుమనలేదు. అచేతనంగా అతని శరీరం క్రిందికి జారుతుంటే దానిని మధ్యలోనే ఆపి నెమ్మదిగా క్రింద పడుకోబెట్టాడు నిర్మల్ కుమార్.

తరువాత అతను టవల్ చింపి దానితో గార్డు కాళ్ళు, చేతులు బలంగా బంధించాడు. నోరు తెరిచి నోట్లో పేలికలు కుక్కాడు.

8.

బాత్ రూంలో ఒక మూల దుస్తులు మార్చుకోవడాని ఉన్న వార్డ్‌రోబ్‌లో గార్డుని చేరవేసి బయటినుండి బోల్ట్ బిగించాడు.

అయిదునిముషాల తరువాత నిర్మల్ కుమార్ బాత్ రూ లోంచి బయటకువచ్చి కారిడార్‌లో నడవసాగాడు. అత ట్రెంచ్ కోట్ భుజంపైనుండి ఫెల్ట్ హాట్ చేత్తోపట్టుకు హోటల్లో బసచేసిన ఒక గెస్ట్‌లా నిర్లక్ష్యంగా ముంద సాగిపోయాడు.

యాభయితొమ్మిదవగది ముందాగి, తనవద్దనున్న తాళ చెవులతో తలుపు తీయడానికి ప్రయత్నించాడు. కా తలుపురాలేదు. ఆ తలుపుని వదిలి ప్రక్కనున్న తలు వద్దకు వెళ్లాడు. ఆ తలుపుపై ఏవిధమయిన నెంబరూ లే ఒకసారి అతను గదులను పరీక్షించాడు. నెంబరున్న ప్ర తలుపుకి ప్రక్కనున్న తలుపుపై నెంబరులేదు. దాంతో గదులు, నెంబరున్న గదులకి సంబంధించినవేనన్న నిర్ణ నికి వచ్చాడు.

తనవద్దనున్న తాళంచెవులతో ఆ తలుపులని తీయ ప్ర త్నించాడు. రెండుసార్లు ప్రయత్నించిన తరువాత మూ సారి తలుపులు తెరుచుకున్నాయి. అదికూడా ఒక బా రూం. ఆ బాత్ రూంలోకి గదినుండికూడా ద్వారముంది.

నిర్మల్ కుమార్, గదికీ, బాత్ రూంకి మధ్యనున్న తలు గుండా ప్రొఫెసర్ గదిలోకి ప్రవేశించాడు. జేబులో పెన్సిల్ టార్చి తీసి గదిని పరికించాడు. కిటికీలు అ మూసివున్నాయని, వాటిపై మందమయిన కర్టెన్లు వేళ్లా తూండడం గమనించి, అతను లైట్ స్విచ్ నొక్కాడు.

మరుక్షణం, అతను గదిలోని ప్రతి వస్తువునీ పరికి సాగాడు.

పావుగంట విఫల ప్రయత్నం తరువాత అతని

లించింది. గదిలోని వెంటిలేటర్‌కున్న ఇనుపరాడ్‌కి అతి
ంచివున్న మైక్రోఫోన్ కనిపించింది.

అటునుండి అతను బాత్‌రూంలోకి వచ్చి బాత్‌రూంలో
ూడా జాగ్రత్తగా పరీక్షించాడు. అక్కడ అలాంటి
పాయకరమయిన వస్తువులేమీ కనిపించలేదు.

అంతలో బయట కారిడార్‌లో ఇద్దరు మనుష్యులు
మాట్లాడుతున్న శబ్దం వినిపించి నిర్మల్‌కుమార్ గదిలోని
టార్పి ఒక్క అంగలో తిరిగి బాత్‌రూంలోకి చేరుకు
న్నాడు. బాత్‌రూం తలుపుని ఓరగా వేసి, సందులోంచి
దిలోకి తొంగి చూడసాగాడు.

కొద్దిసేపటి తరువాత ఆ గదితలుపులు తెరుచుకుని ప్రొఫె
స్ ఆచార్య లోపలకు ప్రవేశించాడు. అతని ఫోటో
డ్డంవల్ల వెంటనే గుర్తుపట్టాడు.

అతనితోపాటే లావుగా ధృఢంగావున్న మరోవ్యక్తి
పలకు వచ్చాడు. అతను కాన్ఫరెన్స్ అటెండవడానికి
చ్చిన సైంటిస్టా? లేక సీక్రెట్ పోలీసులకు సంబంధించిన
క్తా? తెలుసుకోవడానికి నిర్మల్‌కుమార్ వద్ద ఏ ఆధారమూ
దు. ఏది ఏమయినా ఆ వ్యక్తి వెంటనే అక్కణ్నించి
లేలా లేడని అతని చేతిలోని బాటిల్ చూస్తే అర్థమవు
ంది.

పావుగంట తర్వాత అతను ఆ గదిలోంచి నిష్క్రమి
ంచాడు. అంతసేపు నిర్మల్‌కుమార్ ఓపికగా కాచుకొని
న్నాడు.

ప్రొఫెసర్ లోపలినుండి తలుపులు మూసాడు.

నిర్మల్‌కుమార్ బాత్‌రూం తలుపులు తెరిచి తలుపుల
ధ్య నిలుచున్నాడు.

ప్రొఫెసర్ అతనిని చూచి ఏదో అనడానికి నోరు తెరి
డు. కాని నిర్మల్‌కుమార్ సైగ చేయడంతో ఆయన

నిశ్చేష్టుడై నిలబడిపోయాడు.

బాత్ రూంలోకి రమ్మని చేయూపాడు నిర్మల్.

ఆచార్య ఆశ్చర్యంగా అతణ్ని చూస్తూ ముందుకిసాగాడు.

ఆయన బాత్ రూంలోకి రాగానే నిర్మల్ కుమార్ తలుపులు మూశాడు.

"ఎవరు నువ్వు?" ప్రొఫెసర్ కంఠంలో భయం తొంగి చూసింది. "ఈ సమయంలో నా గదిలో ఏం చేస్తున్నావు?"

"నా పేరు నిర్మల్ కుమార్," నిర్మల్ కుమార్ చెప్ప సాగాడు. "నేను ఇండియానుండి వస్తున్నాను. ఇండియన్ ఇంటలిజెన్స్ ఇన్ఫర్మేషన్ కి సంబంధించిన మనిషిని. మీతో కొన్ని ముఖ్యమయిన విషయాలు చెప్పాలని వచ్చాను," తాను 'సాడ్' ఏజెంటునన్న విషయం మరుగుపరుస్తూ అన్నాడు.

"అయితే ఇక్కడ బాత్ రూంలో ఏం చేస్తున్నావు? గదిలోకి పద," ప్రొఫెసర్ గదిలోకి వెళ్ళడానికి వెనక్కి తిరిగాడు.

నిర్మల్ కుమార్ ఆయన్ని భుజం పట్టుకుని ఆపాడు. "సారీ సర్! గదిలో వద్దు. ఆ గదిలో మైక్రోఫోన్ వుంది. దాని వల్ల మన మాటలన్నీ హంగరీ పోలీసులు వినే అవకాశ ముంది."

"మైక్రోఫోన్!!" ప్రొఫెసర్ వులికిపడ్డాడు. "ఎక్కడ?"

"వెంటిలేటర్ కున్న గ్రిల్ లో వుంది."

"నీకా విషయం ఎలా తెలుసు?" నిర్మల్ కుమార్ కళ్ళలోకి సూటిగా చూస్తూ అడిగాడు.

"మీరు రావడానికి ముందు మీ గదిని నేను సెర్చ్ చేశాను" నిర్మల్ కుమార్ కుమార్ క్షమార్థిలా అన్నాడు.

"నీ విక్కడ ఎప్పటినుండి వున్నావు?"

"మీరు రావడానికి పది నిముషాలు ముందునుండి."

"అంత తక్కువ సమయంలో అది నీ కంటబడిందా?"

"అవును! నేను ఇంటలిజెన్స్‌కి సంబంధించిన మనిషినని మీరు మరచిపోతున్నారు."

"సరే! ఇప్పుడు నీకేం కావాలి?"

"భారత దేశానికి మీ అవసరం ఎంతో వుంది ప్రొఫెసర్. ప్రగతిని సాధిస్తున్న దేశానికి మీలాంటి సైంటిస్టులు ఎంతో అవసరం. మిమ్మల్ని తిరిగి భారతదేశం రమ్మని భారతదేశం తరఫున మిమ్మల నాహ్వానిస్తున్నాను," నిర్మల్ కుమార్ వినమ్రస్వరంతో అన్నాడు.

ప్రొఫెసర్ ఆచార్య వెంటనే తనకూడా భారత దేశానికి తిరిగి రావాలనుంది అని చెప్పాలనుకున్నాడు కాని, అతని మనోనేత్రం ముందు, భార్యా కుమారుడు కనిపించే సరికి గుండె నెవరో నలిపినట్లుగా బాధపడ్డాడు.

"థాంక్స్ మిస్టర్ నిర్మల్‌కుమార్!" ఆచార్య మ్లానవదనంతో అన్నాడు. "భారత ప్రభుత్వానికి నా కృతజ్ఞతలు తెలియచేయండి. ఒక వ్యక్తి కిష్టంలేని పనిని ఎవరూ చేయించలేరు. నాలాంటి మరో వైజ్ఞానికుణ్ని వెతుక్కోమని చెప్పండి..."

"దేశానికి మీ అవసరముంది ప్రొఫెసర్."

ప్రొఫెసర్ ఏమీ మాట్లాడలేదు.

రెండు క్షణాల తర్వాత నిర్మల్‌కుమార్ అడిగాడు. "స్వదేశం రావడం మీ కిష్టంలేదా ప్రొఫెసర్?"

ఆచార్య అప్పటికికూడా ఏమీ మాట్లాడలేదు.

"వెరీవెల్ సర్!" నిర్మల్‌కుమార్ అన్నాడు. "మీ ఇష్టం. మీ నిర్ణయానికి మే మెప్పుడు ఎదురుచెప్పం."

"వాట్?!" ఆచార్య విస్మయంగా అడిగాడు. "నా నిర్ణయాన్ని మీరు స్వీకరిస్తారా? నేను రావంటే మీరింత సులభంగా వదిలేస్తారా? ఆ మాత్రం దానికి ఇండియానుండి

బుడాపెస్టుకి నిన్ను పంపించారా??"

"నేను కేవలం మెసెంజర్‌ని ప్రొఫెసర్. మిమ్మలని భారతదేశం రమ్మని సందేశం అందించమని ప్రభుత్వమాదేశించింది. అది నేను నెరవేర్చాను."

"నేను భారతదేశం రావటానికి ఒప్పుకుంటే...?"

"మిమ్మలను సురక్షితంగా భారతదేశం తీసుకువెళ్తాను."

"నీవు నన్ను భారతదేశం తీసుకెళ్తావా? మిస్టర్ నిర్మల్ కుమార్ నీవేం మాట్లాడుతున్నావో నీకు తెలుసా? నీవు నన్ను బుడాపెస్టునుండి, సామ్యవాద దేశమయిన హంగరీ రాష్ట్రంనుంచి బార్డర్ క్రాస్ చేయించి తీసుకెళ్తావా??"

"యస్!" నిర్మల్‌కుమార్ ధృఢంగా అన్నాడు.

"మిస్టర్ నిర్మల్‌కుమార్...!" కొన్ని క్షణాల తరువాత ప్రొఫెసర్ పిలిచాడు.

"యస్ సర్!"

"నీవు ఇంటలిజెన్స్ ఏజెంటువి కదూ!"

"అవును."

"నీ అధికారుల ఆజను పాలించడం నీ ధర్మం. అవునా?"

"ఊఁ!" ప్రొఫెసర్ ఎందుకీ ప్రశ్నలు అడుగుతున్నాడో అతనికి అర్థంకాలేదు.

"భారతదేశం...నన్ను తీసుకు రమ్మనికాక, కేవలం నన్ను రమ్మని ఆహ్వానించి రావడానికి నిన్ను పంపిందని, గుండెలపై చేయివేసుకుని చెప్పగలవా? నా ఇష్టా ఇష్టాలతో పని లేకుండా నన్ను పిలుచుకు రమ్మని నిన్ను పంపలేదంటావా?"

"అలాంటిదేమీ లేదు ప్రొఫెసర్..." నిర్మల్‌కుమార్ నెమ్మదిగా చెప్పసాగాడు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రొఫెసర్‌ని నమ్మించాలి. అలాంటి అప్పుడే పరిణామం మంచిదయే అవకాశముంది.

"నేను మిమ్మల్ని ఆహ్వానించడానికే వచ్చాను. నేను మిమ్మలను బలవంతంగా తీసుకెళ్ళినంత మాత్రాన లాభం ఏముంది చెప్పండి. మీ చేత బలవంతంగా ఏ పని చేయించలేము. మీరు మీ ఇష్టపూర్వకంగా భారతదేశానికి మీ సేవలు అర్పించదలచుకున్నప్పుడే మాకేమయినా లాభం. అందుకని మీరు భారతదేశం రావడం, రాకపోవడం, అంతా మీ ఇష్టం మీదే ఆధారపడి వుంది."

ప్రొఫెసర్ తిరిగి మౌనం వహించాడు. అతని మనస్సులో కల్లోలం చెలరేగిందని ఆయన ముఖంలోని భావాలు చెబుతున్నాయి.

"మిస్టర్, నిర్మల్ కుమార్...!" ప్రొఫెసర్ కంపిత స్వరంతో అన్నాడు. "నా భార్య...నా భార్య ప్రసూన. ఇంకా జీవించి వుందా?"

"నేను పాలం ఎయిర్ పోర్టునుండి బయలుదేరడానికి రెండు గంటల ముందామెను చూశాను" నిర్మల్ కుమార్ ప్రొఫెసర్‌ని నమ్మించడానికి చెప్పసాగాడు. నిజానికతను ప్రొఫెసర్ భార్యను ఇంతకు ముందెప్పుడు చూళ్ళేదు.

"ఆమె మృత్యువుతో పోరాడుతూంది."

"ఆమె చాలా సీరియస్‌గా వుందా?"

"ఆ విషయం డాక్టర్లే చెప్పాలి?"

"ఓహ్ గాడ్!" ప్రొఫెసర్ తల పట్టుకుంటూ అన్నాడు. "మిస్టర్ నిర్మల్ కుమార్ నన్ను హింసించకు... చెప్పు .. డాక్టర్లేమంటున్నారు. నా భార్య బ్రతుకుతుందా...?"

కొన్ని క్షణాల మౌనం తరువాత నిర్మల్ కుమార్ చెప్పసాగాడు. "ప్రొఫెసర్. ప్రసూనాంబగారు చావుకి అతి సమీపంలో వున్నారు. ఏ క్షణంలోనయినా ఆమె ప్రాణాలు ఈ అనంతవిశ్వంలో లీనమయి పోవచ్చు. ఆపరేషన్ సక్సెస్ అయినతర్వాత కూడా ఆమె ఆ స్టేజికి చేరుకొన

డానికి, కారణం ఆమె జీవించాలన్న ఆశను వదలివేయడమే అని, సర్జన్ అంటున్నాడు."

"భగవాన్! ఓహ్!" అన్నాడు ప్రొఫెసర్. ఆయనదృష్టి వైన్న ఎక్కడో శూన్యంలోకి చూస్తోంది. ఆయన కను కొలకుల్లో ముత్యాల్లా కన్నీటి బిందువులు మెరుస్తున్నాయి.

"ఓహ్ గాడ్...ఇదెలా సంభవం?" ప్రొఫెసర్ గొణు క్కున్నాడు.

"ఇప్పుడు జరుగుతున్నది అదే ప్రొఫెసర్" నిర్మల్ కుమార్ తీక్షణంగా అన్నాడు. "మిమ్మలను మీరు మోస ంచుకోలేదు. సామ్యవాదులు నేర్పిన పాఠాలు నేర్చుకుని మీరు మీ దేశాన్ని, దేశభవిష్యత్తుని సామ్యవాదుల చేతుల్లో పెడుతున్నారు. మీ భార్యకు ఏ ఆధారముందని ఆమె బతకాలని కోరుకుంటుంది. సామ్యవాదుల చేతుల్లో చిక్క కని, తననితాను అమ్ముకున్న భర్తముఖంకూడా ఆమె చూడ లేదు."

"నో; ఇది అబద్ధం."

"ఇటీజ్ ట్రూ ప్రొఫెసర్" నిర్మల్ కుమార్ చెప్ప గాడు. ఇలా సడన్‌గా ప్రొఫెసర్‌కి షాక్ ట్రీట్‌మెంట్ వ్వడం అతనికి బాధను కలిగిస్తూంది. కాని తప్పదు. అది న విద్యుక్తధర్మం.

"మీరు ఇక్కడ సామ్యవాదుల వేదికపై నిలబడి సామ్య దుల గురించి వారి ప్రగతిని గురించి గొప్పలు చెబుతూనే ండండి. అక్కడ మిసెస్ ఆచార్య విలవిల్లాడుతూ ప్రాణం డుతారు. ప్రొఫెసర్, మీ భార్య చావుకి అతిసమీపంలో ంది. ఆమెను మీరు చంపుతున్నారు. మీరు ఆమెను త్య చేస్తున్నారు. మీ నిర్ణయాలు, మీ ప్రసంగాలు ఆమెను త్య చేస్తున్నాయి."

"స్టాప్! ఫర్ గాడ్ సేక్. అలా అనక" ప్రొఫెసర్

దెబ్బతిన్న పక్షిలా విలవిల్లాడుతూ రెండు చేతుల్లోనూ తలను పట్టుకుని అన్నాడు.

"యూ ఆర్ రైట్! నేనెంత బాధ ననుభవిస్తున్నానో నాకు తెలుసు. కాని నేను ఏంచేసినా నా భార్యా కొడుకుల కోసం చేశాను. మైడియర్ సన్ ఇప్పుడే ఎగిరిపోయి నా భార్యను నా ప్రసూనను ఒకసారి చూడాలనివుంది. కాని... కాని అది అసంభవం."

ప్రొఫెసర్ కళ్ళనుండి అవిరళ ధారగా కన్నీరుకాలి ముడతలుపడ్డ చెంపలపై ప్రవహిస్తూంది.

"ఎందుకు?"

"పరిస్థితి అలావుంది. నేను సామ్యవాదులని వదిలి నా భార్యవద్దకు వెళ్ళానంటే నా బాబు, నా కొడుకు, మధుకర్ గతి ఏమవుతుందోనని భయంగావుంది."

"ప్రొఫెసర్! మీరు భారతీయులు. అవసరమయితే శత్రువుకికూడా ప్రాణదానం చేయడం భారతీయుల రక్తంలో అనవాయితీగా వస్తుంది. ఒక ప్రాణంకోసం మరో ప్రాణం బలిపెట్టేంత క్రూరత్వం మనవద్ద లేదు. ఈ విషయం మీకు తెలియాలి. మీ కుమారుడు మధుకర్‌ని గురించి మాకంత తెలుసు. అంతే కాదు. మా ఏజెంట్లు ఇద్దరు అతన్ని వెన్నంటి వున్నారు. ఇరవయినాలుగు గంటల్లో మీ కుమారుడు సురక్షితంగా ఇండియాలో ఉంటాడు. అతను క్షేమంగా చేరుకున్నాడన్నవార్త రేడియోద్వారా ప్రసారమయే కోడ్ ద్వారా ధృవపరచుకున్న తరువాత మీరు రావాలనుకుంటే మిమ్ముల్ను తీసుకువెళ్తాను."

"ఇటీజ్ ఇంపాసిబుల్" ప్రొఫెసర్ ఆచార్య నమ్మనట్లుగా అన్నాడు. "హౌ! హౌ కాన్ ఐ బిలీవ్ దట్.. నా కొడుకు" కంపనవల్ల ప్రొఫెసర్ కంఠంలోంచి మాట కూడా రావడంలేదు.

"ప్రొఫెసర్" నిర్మల్ కుమార్ చెప్పసాగాడు:

"ఇప్పుడు నేను మిమ్మలను నమ్మించలేను. నిజమే! కాని ఒక విషయం మీరే ఆలోచించండి. మధుకర్‌ని సామ్య వాదుల్లో వదిలి, మీతో అబద్ధంచెప్పి ఇండియాకు తీసుకు వెళ్ళినంత మాత్రాన కలిగే లాభం ఏముంది. మీ కుమారుడు మీకు కనిపించకుంటే మిమ్మలని మోసంచేసిన భారతదేశంపై నమ్మక మెలావుంటుంది. అలాంటి స్థితిలో మీరు మీదేశానికి ఏవిధమయిన రిసెర్చి వర్క్ చేయగలరు? ప్రొఫెసర్ నన్ను నమ్మండి. ప్రతిభావంతులయిన మీలాంటి సైంటిస్టుల రీసెర్చి వర్క్ ఇప్పుడు దేశానికి చాలా అవసరం. దేశరక్షణకోసం శాంతికోసం, ప్రపంచ మానవాళి అభ్యుదయంకోసం కొన్ని వందల కోట్ల ఖర్చుతో మొదలయిన ఒక రీసెర్చి ప్రాజెక్టు మధ్యలో ఆగిపోయింది. మీలాంటి మేధావులవల్లే అది పూర్తవుతుంది. కనీసం, దానిని గుర్తుంచుకునయినా భారత దేశం మీరాలోచిస్తున్న విధంగా ప్రవర్తించదని గుర్తుంచు కోండి."

నిర్మల్ కుమార్ మాటల ప్రభావం ప్రొఫెసర్ ముఖంపై వెంటనే కనిపించింది. ఆయన ముఖంలోంచి బాధ, భయం, మాయమయినాయి. ఆ స్థానంలో విశ్వాసం, నమ్మకం కని పించాయి. ఆయన ముఖంలో ఒక వింత వెలుగు గోచరిం చింది.

నిర్మల్ కుమార్ మాటలవల్ల, చివరి క్షణాలలో వున్న భార్యను చూడాలన్నకోరిక ప్రొఫెసర్‌లో ఉధృతమయింది.

ప్రొఫెసర్ అప్పటికప్పుడే నిర్మల్ కుమార్‌తో బయలు దేరడానికి సిద్ధపడ్డాడు. కాని, అది ఇప్పుడే అసంభవమని దానికి స్కీమ్ సిద్ధం చేయాలనీ, అదీగాక, ముఖ్యంగా మధుకర్ క్షేమంగా చేరుకునేవరకు తొందరపడ్డం మంచిది కాదని చెప్పాడు. తను త్వరపడితే సామ్యవాదుల ఇనుప

పిడికళ్లు మధుకర్‌ని బిగిస్తాయని చెప్పాడు.

అతనికి సిరోవ్ ఇంటి అడ్రసు చెప్పి, ఎంతో అత్యవసర మయితేతప్ప అక్కడికి రాకూడదని చెప్పాడు.

చివరగా అతను ఈనాటి ఈ సంఘటనవల్ల ప్రొఫెసర్‌లో ఏవిధమయిన మార్పు రాకూడదని, మామూలుగా ప్రవర్తించవ మని హెచ్చరించాడు. సామ్యవాదులకి ఏమాత్రం అను మానం కలిగినా ఇక తప్పించుకోవడం అసంభవమని తెలి పాడు.

మళ్ళీ ఒకసారి ప్రొఫెసర్‌ని హెచ్చరించి బయలు దేరాడు నిర్మల్ కుమార్.

ఈసారి ఫైర్ ఎస్కేప్ మెట్లనుపయోగించలే దతను. ప్రొఫెసర్ బెడ్‌రూంలోవున్న మూడుదుప్పట్లను గట్టిగా కలిపి ముడివేసి, దానిని కిటికీగుండా కిందికి జారవిడిచి, దానిద్వారా నెమ్మదిగా కిందికి జారాడు.

ప్రొఫెసర్ దుప్పట్లను తిరిగి పైకి లాక్కున్నాడు.

మరో అయిదు నిముషాలలో నిర్మల్ కుమార్, ఆ మంచు రాత్రిలో, చీకట్లో, చీకటిగా కలిసిపోయాడు.

3

బుడాపెస్ట్‌లోని రోడ్లను సర్వే చేస్తూ నిర్మల్ కుమార్ తిరిగి ఫైర్ ఎస్కేప్ ద్వారా తన గదిలోకి చేరుకునేసరికి రాత్రి పది అవుతూంది. అతని కడుపులో ఎలుకలు పరుగెత్తు తున్నాయి. అతను గదిలోకి చేరుకోగానే మొదట గదిలోని హీటర్ ఆన్ చేశాడు.

తరువాత అతను గదిని పరికించాడు.

తను లేనప్పుడు తన గదిలోకి ఎవరూ రాలేదని నిర్ధా యించుకున్న తరువాత, అతను మానేజర్‌కి ఫోన్ చేసి భోజనం పంపించమని ఆర్డరిచ్చాడు.

పేరుపొందిన హాంగరీ విస్కీ, 'విలాస్క్యా' ఒక బాటిల్

పూర్తిచేసి, తన భోజనం పూర్తిచేసేసరికి పదకొండు అయింది. ఆ చలిలో, 'విలాస్కీ' కడుపులో చేరగానే అతని శరీరంలోకి వేడి ప్రవహించింది.

తను ప్రొఫెసర్‌ని కలిసిన విషయం, ఆయన్ని భారత దేశం బయలుదేరడానికి ఒప్పించిన విషయం, సిరోవ్, మేజర్ హేవార్డ్‌లకు తెలిపి, హంగరీనుండి బయటపడ డానికి స్కీమ్ తయారు చేయడానికి సిరోవ్, మేజర్‌లను కలువడానికి అతను సిరోవ్ స్థావరానికి బయలుదేరడానికి తయారయ్యాడు.

తన గదిని జాగ్రత్తగా మూసేసి, తన గదిలోకి ఎవరయినా వచ్చినా, తను రాగానే ఆ విషయం తనకు తెలిసేలా తలుపులు లోపలినుండి మూసేసి, తిరిగి అతను ఫైర్ ఎస్కేప్ మెట్లమీదికి చేరుకున్నాడు.

అతను మెట్లు దిగుతుండగా టెలిఫోన్ మ్రోగింది.

నిర్మల్ కుమార్ ఒక్క క్షణం ఆగి తిరిగి మెట్లు దిగ సాగాడు. అది తన గదిలోనే అని నమ్మకమేముంది, ప్రక్క గదుల్లో మ్రోగుతుండవచ్చు అనుకున్నాడతను.

సిరోవ్ స్థావరానికి చేరుకోవడానికి చాలా టైంవుంది. అందుకని నిర్మల్ కుమార్ తిరిగి నడక మొదలుపెట్టాడు.

త్రోవలో పోలీసులు తన నటకాయించకుండా అతను సందులు, గొందులు తిరుగుతూ ముందుకి సాగాడు. చలికి అతని శరీరం కంపిస్తోంది. హోటల్ నుండి బయలుదేరినప్పటి నుండి ఎవరూ అతణ్ని వెంబడించనందుకు అతను తృప్తి పడ్డాడు.

చివరికతను సిరోవ్ ఇంటి సందుమలుపు తిరిగాడు.

అక్కడినుండి సిరోవ్ ఇల్లు కనిపిస్తుంది. ఇల్లంతా చీకటిగావుంది. బయట ముఖంద్వారంవద్ద నున్న చిన్నబల్బ మాత్రం వెలుగుతోంది. ముఖంద్వారం తెరిచివున్నట్లు గమ

నించాడు నిర్మల్ కుమార్.

ఒకసారి సందులో అటు ఇటు పరికించాడు. అంతటా నిర్మానుష్యంగావుంది. పెద్ద పెద్ద అంగలతో అతను ఇంటి వైపుసాగి, ద్వారంలోకి అడుగుపెట్టాడు.

లోపల చీకటిగావుంది.

హాలుకి అటువైపు తలుపు తెరుచుకుని వెనుకకు వెళ్ళ డానికి నిర్మల్ కుమార్ ఆ చీకట్లోనే అటు అడుగులువేశాడు.

అతను సరిగ్గా హాలు మధ్యలోకి రాగానే కళ్లు మిరుమిట్లు గొలిపే లైట్లు వెలిగాయి. ఆ వెంటనే వెనక తలుపులు మూసుకున్నాయి.

నిర్మల్ కుమార్ ఆ వెలుగు భరించలేక కళ్ళుమూసి క్షణం తర్వాత తెరిచాడు.

కళ్లు తెరిచిన మరుక్షణం నిర్మల్ కుమార్ స్థాణువులా నిలు చుండిపోయాడు.

విశాలమయిన ఆ హాలులో నలువైపులా సీక్రెట్ పోలీసు మనుష్యు లున్నారు. ఏ క్షణంలోనైనా గర్జించడానికి సిద్ధంగావున్నాయి వాళ్ళ చేతుల్లోని మిషిన్ గన్ లు.

నిర్మల్ కుమార్ దృష్టి ఎదురుగా ద్వారంవద్ద నిలబడివున్న వ్య క్తిపైపడింది. బక్క పలుచగావున్న, అతని వ్యక్తిత్వం ఇతరులని ప్రభావితం చేస్తుంది. అతనిలోని ధృఢసంకల్పా నికి, ఆత్మ విశ్వాసానికి మారుపేరన్నట్లుగా అతని కళ్లు మెరు స్తున్నాయి. అతని చేతిలోని రివాల్వర్ సూటిగా నిర్మల్ కుమార్ పై గురిపెట్టబడివుంది. అతను కర్నల్ హీడ్స్.

ఒకక్షణంపాటు పరిస్థితిని అవలోకించిన అతను తన రివా ల్వర్ ని హోల్ స్టర్ లో పెట్టుకున్నాడు. తరువాత కుటిలంగా నవ్వుతూ అన్నాడు.

"మిస్టర్ నిర్మల్ కుమార్! సీక్రెట్ ఏజెంట్ ఫ్రం ఇండియా! కర్నల్ హీడ్స్ ఆఫ్ హంగేరియన్ సీక్రెట్

పోలీస్ అట్ యువర్ సర్వీస్ సర్."

నిర్మల్ కుమార్‌ని తీసుకొని మరో మూడు నిముషాల తర్వాత వాళ్ళందరూ, వాళ్ళను తీసుకెళ్ళడానికొచ్చిన ట్రక్‌లో కూర్చున్నారు.

4

ట్రక్ ముందుకి కదిలింది.

మరో అయిదు నిముషాల తర్వాత ట్రక్ మొదటి మలుపు తిరగ్గానే ధడేల్‌మని దేనికో గుద్దుకుంది. ఆ వెంటనే బ్రేకులు వేసిన చప్పుడుతోపాటు, ట్రక్ తాగుబోతులా అటు ఇటు తూలి ఒకచోట ఆగింది.

ట్రక్ వెనుక కూర్చున్న కర్నల్, అతని అనుచరులు తూలి నిర్మల్ కుమార్ పై పడ్డారు.

అనుకోని ఈ ఆకస్మిక సంఘటననుండి వాళ్ళు కోలుకోక ముందే 'ధడేల్' మన్న శబ్దంతో వెనుక తలుపు తెరుచుకుంది. వెంటనే రెండు శక్తివంతమయిన టార్చి లైట్ల వెలుగు ప్రసరించింది.

ఆ వెలుగులో రెండు రైఫిల్ బారెల్స్ లోపలకు గురిపెట్టి వుండటం అందరూ గమనించారు.

"ఎవరూ కదలకండి. అందరూ చేతులు పైకెత్తండి" గంభీర కంఠం వినిపించింది.

ఆ ఆజ్ఞని ఉల్లంఘించడానికి ఎవరికి ధైర్యం చాలలేదు. ఆ వెంటనే ఇద్దరు వ్యక్తులు లోపలకు బలవంతంగా తోయబడ్డారు. వాళ్ళు ట్రక్ డ్రయివరని, ముందు కూర్చున్న కర్నల్ అనుచరుడనీ గుర్తించాడు నిర్మల్ కుమార్.

గార్డ్స్ వద్ద వున్న ఆయుధాలన్నీ లాక్కున్నారు. కర్నల్ వద్ద వున్న రివాల్వర్‌ని తీసుకుని, ఎవరో నిర్మల్ కుమార్

రివాల్వర్ ని అతనివైపు విసిరారు.

నిర్మల్ కుమార్ తన రివాల్వర్ అందుకున్నాడు. తనకి సహాయం చేస్తున్నదెవరో అతనికి తెలిసిపోయింది. డ్రయివింగ్ సీట్ లో ఎవరో కూర్చుని ట్రక్ ని బాక్ చేసి ముందుకి పోనిచ్చారు.

ఇదంతా కొన్ని క్షణాలలో జరిగిపోయింది. చూస్తుండగానే ట్రక్ మళ్ళీ స్పీడందుకుంది.

సుమారు అర్ధగంట అదే వేగంతో ప్రయాణం చేసిన తర్వాత ట్రక్ ఒకచోట ఆగింది. ఈ మధ్య త్రోవలో ట్రక్ రెండు చెక్ పోస్టులవద్ద ఆగింది. అప్పుడు కర్నల్ని తన రివాల్వర్ తో కవర్ చేశాడు నిర్మల్ కుమార్. పోలీస్ ట్రక్ కావడంతో సులభంగానే ముందుకి సాగారు.

ట్రక్ ఆగగానే వెనుక తలుపు తెరచుకోవడంతోపాటు టార్చి వెలుగు ప్రసరించి నిర్మల్ ని బయటకు రమ్మని ఎవరో సైగ చేశారు. నిర్మల్ కుమార్ బయటకు వచ్చాడు.

"ఇప్పుడు మీరంతా మీమీ బూట్లు విప్పి ఎదురుగావున్న బల్లపై పెట్టండి" ఎవరో కర్నల్ నీ, అతని అనుచరులనీ ఆజ్ఞాపించసాగారు. "వ్యతిరేకించి లాభంలేదు. బలవంతంగా కూడా మేమీ పని చేయించగలము. ఊఁ! క్విక్ ..."

కర్నల్ హీడ్స్, అతని అనుచరులు బూట్లు విప్పి ఎదురుగా బెంచిపై ఉంచారు.

"వెల్! ఇప్పుడు మీ ఓవర్ కోట్లు, టోపీలు కూడా తీసి పెట్టండి."

ఆ ఆజ్ఞనుకూడా పాటించారు వాళ్ళు.

"థాంక్యూ!" అదే కంఠం తిరిగి వినిపించసాగింది.

"ఇప్పుడీ ట్రక్ 'బుడాపెస్ట్' నుండి పదిహేను మైళ్ళ దూరంలో ఒక నిర్జనమయిన రోడ్ పై వుంది. రోడ్డు ప్రక్కనే చిన్న గుడిసెవుంది. ఈ చుట్టుప్రక్కల అయిదుమైళ్ళ వరకూ

తలదాచు కోవడానికి ఆ గుడిసెతప్ప మరొకటేమీ లేదు. మిమ్ములనిక్కడ వదిలి మేము వెళ్తాము. మేము వెళ్ళిన తరువాత మీరు మమ్ములని బంధించాలని ప్రయత్నించడం కోరి మృత్యువుని ఆహ్వానించడమే అవుతుంది. సబ్ జీరో టెంపరేచర్‌లో వున్న ఈ మంచుపై మీరు కాళ్ళకు బూట్లు, ఓవర్ కోట్లు, హాట్లు లేకుండా పదినిముషాలుకూడా వుండలేరు. అలా కాకుండా గుడిసెలోకి వెళ్ళితే గుడిశ లోపల వెచ్చగా వుంది. విండ్ ప్రూఫ్ అద్దాలున్నాయి. దాంతోపాటు కావలసినంత ఎండుకట్టెలున్నాయి. వాటి సహాయంతో ఉదయం వరకు ఇక్కడ గడిపి, ఉదయం ఇటు ఏదయినా ట్రక్ గాని, మరే వాహనమో వస్తే అందులో 'బుడాపెస్ట్' చేరుకోండి."

కర్నల్ హీడ్స్ తన అనుచరులతో ట్రక్ దిగి ఆ గుడిశలోకి వెళ్ళగానే బయటనుండి తలుపు మూశారు.

ఆ తరువాత నిర్మల్ కుమార్, ముఖాలకు రుమాలు కట్టుకున్న మరో ఇరువురు వ్యక్తులు ట్రక్ వెనుక భాగంలో ఎక్కారు.

ట్రక్ ముందుకు సాగింది.

ట్రక్ వెనుక భాగంలో లైట్ వెలిగింది. అప్పటికి రుమాళ్లు విప్పేసిన ఆ ఇద్దరిని మేజర్ హేవార్త్, సిరోవ్ లుగా గుర్తించాడు. ట్రక్ ముందువైపు దృష్టి సారించాడు. ట్రక్‌ని సాండర్ డ్రయివ్ చేస్తున్నాడు. ఇమర్, జూలియాలు అతని ప్రక్కనున్నారు.

"ఏమయింది?" సిరోవ్ సానుభూతిగా అడిగాడు.

నిర్మల్ కుమార్ అంతా వివరించాడు.

"అసలేం జరిగింది? వాళ్లు మీ స్థావరంలోకి ఎలా రాగలిగారు?" నిర్మల్ కుమార్ అడిగాడు.

"చాలా జరిగింది" సిరోవ్ గంభీరంగా అడిగాడు.

"ప్రతి ఒక్కరు పొరపాట్లు చేశారు. మీరు, మేము,

సీక్రెట్ పోలీసులు కూడా పొరపాట్లు చేశారు. మొదటి తప్పు మాది. నా ఇంటిని ఎవరు గమనిస్తున్నారని మాకు తెలుసు. వాళ్లు పోలీసుల డబ్బుకి ఆశపడుతున్న నాగరీకులను కున్నాం కాని సీక్రెట్ పోలీసులనుకోలేదు. సాండర్ వాళ్లని పట్టుకోవడంలో సఫలీకృతుడయ్యాడు. మేజర్ హేవార్త్ వాళ్ళని సీక్రెట్ పోలీసులుగా గుర్తించాడు. అప్పుడే ఆ ఇంటిని ఖాళీ చేయాలని నిర్ణయించుకున్నాము. ఇకపోతే మీరు చాలా పెద్ద పొరపాటు చేశారు.''

''నేనా?'' నిర్మల్ కుమార్ కంగారుగా అన్నాడు.

''అవును.''

''ఎప్పుడు?''

''త్రీక్రౌన్స్ హోటల్లో ప్రొఫెసర్ ఆచార్యతో మాట్లాడుతున్నపుడు.''

''నా కర్థం కాలేదు.''

''ఈతప్పు కేవలం నిర్మల్ కుమార్ దేకాదు. నాది కూడా!'' మేజర్ హేవార్త్ అన్నాడు. ''నేనతణ్ని ముందే హెచ్చరించి ఉండాల్సింది.''

''మీ రే పొరపాటు విషయం మాట్లాడుతున్నారో అర్థం కావడంలేదు,'' నిర్మల్ కుమార్ ఆతురతగా అన్నాడు.

''చెబుతాను'' సిరోవ్ అన్నాడు. ''మీరు ప్రొఫెసర్ గదిలో మైక్రోఫోన్ వెదికారా?''

''యస్; వెంటిలేటర్ గ్రిల్ లో వుందది.''

''మరి బాత్ రూంలో?''

''బాత్ రూంలో మైక్రోఫోన్ లేదు.''

''మీరు బాగా వెదికారా?''

''యస్; అలాంటి వాటివల్ల జాగ్రత్త పడటం నా ప్రథమ కర్తవ్యం.''

''అయినా మీరు మోసపోయారు. బాత్ రూంలో మైక్రో

ఫోన్ వుంది."

"మైగాడ్! ఎక్కడ?" నిర్మల్‌కుమార్ వులికిపడుతూ అన్నాడు.

"మైక్రోఫోన్, బాత్‌రూంలోని షవర్‌లో వుంది. నిజానికి ఆ హోటల్‌లోని ఏ షవర్ కూడా పనిచేయదు. మైక్రోఫోన్స్ దాచడానికే ఆ షవర్స్ అక్కడ ఫిక్స్ చేయబడ్డాయి."

"ఓహ్ మైగాడ్! షవర్‌లో మైక్రోఫోనుందా?" అని విస్మయంతో స్తబ్ధుడయ్యాడు నిర్మల్‌కుమార్.

"యస్" సిరోవ్ బరువుగా అన్నాడు.

"అంటే... అంటే... నేనూ, ప్రొఫెసర్ ఆచార్య మాట్లాడిన ప్రతి విషయాన్ని వాళ్ళు వినివుంటారు" అంటూ అతను హతాశుడై వెనక్కి వాలాడు.

ఇంతటి అపజయం అతనికెన్నడూ లభించలేదు. కర్నల్ హీడ్స్‌కు తన విషయం ఎలా తెలిసిందో ఇప్పుడతనికి అర్థమవసాగింది. ఈ ఆపరేషన్‌లో అతనికి అడుగడుగునా అపజయాలే ఎదురవుతున్నాయి.

"అయిపోయింది. ఇక ప్రొఫెసర్‌ని విడిపించటం కష్టం" నిర్మల్‌కుమార్ నిరాశతో చెప్పసాగాడు.

"సామ్యవాదులు ఇప్పుడాయన్ను ప్రాణంకంటే మిన్నగా కాపాడు కుంటారు. అదీగాక నేనాయనతో మధుకర్‌ని విడిపించే ప్లాను చెప్పాను. వాళ్ళిప్పుడు అదికూడా నెరవేర కుండా చేస్తారేమో! నా ఆపరేషన్ ఫేల్యూర్ అయింది. సామ్యవాదు లీపాటికి ప్రొఫెసర్‌ని చైనాకి తరలించే ప్రయత్నం చేస్తున్నారో, లేక చేశారో! కాని, ఇందువల్ల మీ పరిస్థితికి ఎలాంటి నష్టమూ సంభవించదులే. నేను పొరపాటున కూడా మీలో ఏ ఒక్కరి పేరుని ప్రొఫెసర్‌కి చెప్పలేదు. కేవలం అడ్రస్ చెప్పాను. దానినిక మీరెలాగూ వదిలేస్తారు కాబట్టి, అందువల్ల మీ దళానికి అంత ప్రమాద

ముండదు. కాని, నాకు రెండు విషయాలు అర్థంకాలేదు."

"ఏమిటవి?"

"మైక్రోఫోన్ ద్వారా హంగరీ పోలీసులు మా మాటలు వినివుంటే వాళ్ళు మమ్మల్నప్పుడే ఎందుకు బంధించలేదు."

"వెరీ సింపుల్" మేజర్ హేవార్డ్ అన్నాడు. "హోటల్ బాత్‌రూంలో వున్న మైక్రోఫోన్లు టేప్ రికార్డులకి కనెక్ట్ చేయబడ్డాయి. వాళ్ళు రికార్డు అయినదాన్నే తరువాత విన్నట్లున్నారు. మీ సంభాషణ విన్న వాళ్ళపై ఆకాశం విరిగిపడి వుంటుంది."

"మరో విషయం. ఆ స్థావరంపై పోలీసుల దాడి జరుపుతారని మీకు ముందే తెలిసినప్పుడు నన్నెందుకు హెచ్చరించలేదు?"

"మేం ఫోన్ చేశాం. కాని, అటునుండి మీరు రిసీవర్ ఎత్తలేదు."

"నేను ఫైర్ ఎస్కేప్ మెట్లు దిగుతూండగా ఫోన్ రింగ్ యింది. కాని అది నా గదిలోదో, కాదో అన్న సందిగ్ధంలో దానిని ఎత్తలేదు."

"ఇప్పుడు ప్రొఫెసర్ని విడిపించడం ఎలా?" సిరోవ్ అన్నాడు.

"పోలీసులు చాలా కట్టుదిట్టంతో వున్నారు. ఆస్ట్రియా బార్డర్‌పై పోలీసుల సెక్యూరిటీ రెట్టింపు చేయబడింది" హేవార్డ్ అన్నాడు.

నిర్మల్‌కుమార్ ఏమీ మాట్లాడలేదు. మాట్లాడ్డానికి అతని వద్ద ఏమీ లేదు.

అప్పుడే లారీ ఆగింది. "చేరవలసిన చోటికి వచ్చాం" డ్రయివర్ సీట్‌లోంచి సాండర్ అన్నాడు.

"సరే! ఆ విషయాలు తర్వాత ఆలోచించవచ్చు. మొదట విశ్రాంతి అవసరం" అన్నాడు సిరోవ్. అందరూ దిగి పొలాల

మధ్యవున్న ఒక శిధిలాలయంలోకి వెళ్ళారు. సాండర్ ట్రిక్ స్టార్ట్ చేశాడు.

5

భయంకరమయిన వేగంతో మంచు తుఫాన్ వీస్తోంది.

అంతకు మించిన వేగంతో రైలు పట్టాలను దడదడ లాడిస్తూ పరుగెత్తుతూంది రైలు. ఆ రైలుకి తగిలించివున్న చివరి బోగీలో దండలాడి ఖైదీలతోపాటు ప్రొఫెసర్ ఆచార్య కూడా వున్నాడు.

ఆ విషయాన్ని మేజర్ హేవార్త్ కనుక్కొని చెప్పాడు. ప్రొఫెసర్‌ని 'పెక్స్' వరకు ట్రైన్ ద్వారాను, పెక్స్‌నుండి 'పెకింగ్' వరకు విమానం ద్వారాను పంపడానికి ఏర్పాట్లు జరిగాయని తెలిపాడు.

ఆ ఉదయం అనాస్సర్ దొర్లించిన తప్పువల్ల మధుకర్ విడిపించ బడ్డాడని తెలుసుకున్నాడు నిర్మల్‌కుమార్.

ట్రైన్‌నుండి బోగీని వేరుచేయడానికి నిశ్చయించుకుని సిరోవ్, నిర్మల్‌కుమార్ ఒక లోకల్ స్టేషన్‌లో రైలెక్కారు. మిగిలిన వాళ్ళు వ్యాన్‌ద్వారా మధ్యదారిలో లెవల్ క్రాసింగ్ వద్ద వాళ్ళను కలుసుకుంటామని చెప్పారు.

నిర్మల్‌కుమార్ తను వున్న పెట్టెలోని కారిడార్‌లో నిలబడి వున్నాడు. తన నిదరు సందేహాస్పదంగా చూస్తున్నారని చెప్పాడు సిరోవ్‌తో.

సిరోవ్ వారిని చూసీ చూడనట్టుగా చూచి వాళ్ళు సీక్రెట్ పోలీసులని తెలిపాడు. తను ఏం చేయాలనుకున్నా ముందు వాళ్ళని వదిలించుకోవాలనుకున్నాడు నిర్మల్‌కుమార్.

ఈసారి వాళ్ళు తనవైపు రావడం చూసి, కంగారుపడ్డట్లు నటించి బోగీ తలుపు తెరిచాడు. తలుపులు బయటకు తెరుచుకున్నాయి. ఆ వెంటనే తలుపు చేరవేసి అతను పక్కనే

వున్న టాయిలెట్ లోకి ప్రవేశించి, తన జేబులో వున్న రివాల్వర్ తో టాయిలెట్ కిటికీ అద్దాన్ని బల్లున పగుల కొట్టాడు.

ఆ ఇద్దరు వ్యక్తులు పరుగెత్తుకుంటూ వచ్చి తలుపు నానుకుని కిటికి తెరిచి, ఏంజరిగిందా అని బయట చీకట్లోకి చూడసాగారు.

ఆసరికి నిశ్శబ్దంగా తలుపు తెరుచుకుని బయటకు వచ్చిన నిర్మల్ కుమార్ అక్కడనుండీ ఒక్క ఎగురుతో ఎగిరి బలంగా వాళ్ళిద్దరినీ తన్నాడు.తలుపు హుక్ వేసి వుండక పోవడంతో, తలుపు 'ధడేల్'మని బయటకి తెరుచుకుంది. ఇద్దరిలో ఒకడు బయట చీకట్లో విలీనమయ్యాడు.

చివరి క్షణంలో రెండవ వ్యక్తి చేతికి తలుపు కిటికీ అందింది. దాని సహాయంతో వేళ్ళాడుతూ కంపార్ట్ మెంట్ లోకి ప్రవేశించడానికి ప్రయత్నం చేస్తున్నాడు.

వాళ్ళని తన్నడంతో క్రిందపడిన నిర్మల్ కుమార్ అప్పటికి లేచి నిలబడి జేబులోంచి రివాల్వర్ తీసి, బాగల్ వైపు పట్టుకుని బలంగా రెండవ వ్యక్తి తలపై మోదాడు.

ఆ దెబ్బకు తట్టుకోలేక అతను భయంకరంగా అరుస్తూ చేయి వదిలేశాడు. కాని అతని చప్పుడు రైలుపట్టాల చప్పుడులో కలిసిపోయింది.

నిర్మల్ కుమార్ తలుపుమూసి నిర్లక్ష్యంగా కంపార్ట్ మెంట్ కున్న రెండవ వైపు సాగాడు.

అతను తలుపు తెరవగానే మంచుగాలి విసురుగా లోపలికి వచ్చింది. అతికష్టంగా తనను తాను అదుపుచేసుకుని తలుపు బయట వున్న రేలింగ్ పట్టుకుని బయట ఫుట్ స్టెప్ పై కాలుపెట్టి బయట వేళ్ళాడుతూ తిరిగి తలుపు మూసాడు.

అతనిప్పుడు రేలింగ్ పట్టుకుని బయట వేళ్ళాడుతున్నాడు. తుఫాను వేగం తీవ్రంగావుంది. ఎటుచూసినా మంచు తప్ప

మరింకేమీ కనిపించటంలేదు. ఆ వేగానికి తను దూదిపింజలా ఎగిరిపోతానేమో అనుకున్నాడు. అతని ముఖంపైనా, నగ్నంగావున్న చేతులపైనా మంచుపడి, సూదులతో పొడిచినంత బాధగా వుంటుంది.

చీకటి కారణంగానూ, మంచు కారణంగానూ, అతనికి రెండడుగుల దూరంలో ఏముందో కనిపించటంలేదు. అతను గుడ్డివాడిలా రెండవ చేతితో కంపార్ట్‌మెంట్ బయటివైపు తడిమి చూశాడు. అతనికి పట్టుదొరకలేదు.

ఫుట్ స్టెప్ పై ధృఢంగా నిలబడి, తన కుడిచేతిని కొండ చిలువలా రేలింగ్‌కి పెనవేసి ఎడమచేతిని జేబులోనికి పోనిచ్చి టార్చితీసి వెలిగించాడు.

ఆ వెలుగుని అతను కంపార్ట్‌మెంట్ పై ప్రసరింపచేశాడు.

ఎక్కువసేపు ఒక చేతితో వుండడం కష్టమనిపించసాగింది. అతను టార్చి జేబులో పెట్టుకుని రెండవ చేతితో కూడా రేలింగ్‌ని పట్టుకున్నాడు.

ఆ కొద్దిసేపటిలోనే అతను స్థితిని అవలోకించాడు. తనున్న చోటినుండి కంపార్ట్‌మెంట్ వెనుకభాగం ఐదడుగుల దూరముంది. వెనుకవైపు ఒక ఇనుపనిచ్చెనవుంది. దాని ద్వారా కప్పుపైకి చేరుకోవచ్చు. ఈ అయిదడుగులదూరంలో మధ్యన, ఇనుపచువ్వలు బిగించివున్న ఒక బాత్‌రూం కిటికీ వుంది. కాని క్రింద కాలూనడానికి ఏమీ లేదు.

నిర్మల్‌కుమార్ ఒక్కక్షణంకూడా ఆలోచించలేదు. ఆలోచించి కాలాన్ని వ్యర్థంచేయటం అతనికిష్టంలేదు.

ఈపనిలో తను సఫలీకృతుడు కాలేకపోతే, రైలుపట్టాల మధ్యపడటం, ఆ తక్షణం, రైలుచక్రాలక్రింద నలిగిపోవడం ఖాయమని అతనికి తెలుసు. ఆ చీకటిలో కేవలం అనుమానం ఆధారం ఆ కిటికీవైపు జంప్ చేయడంకంటే మరో మార్గం కనిపించడంలేదతనికి.

ఫుట్ స్టెప్ చివరివరకు చేరుకుని అతను ఒక్కసారిగా ముందుకి దూకాడు.

ఒక్క క్షణం, కేవలం ఒక్క క్షణం, ఏవిధమయిన పట్టు లేకుండా అతని శరీరం గాల్లో తేలింది. ఆ వెంటనే దబ్బున అతని శరీరం కంపార్ట్మెంటుకి గుద్దుకుంది. అతని రెండు చేతులు కిటికీవున్న ఇనుపచువ్వలను బలంగా చుట్టుకున్నాయి. కాలి క్రింద ఏవిధమయిని ఆధారమూ లేకుండా అతను ఆ కిటికీని పట్టుకుని వేళ్లాడుతున్నాడు.

ఏ క్షణంలోనయినా చువ్వల పైనుండి తనపట్టు జారిపోతుందేమో అన్నట్లుగా వుందతనికి. ఎక్కువసేపు ఆ స్థితిలో ఉండటం అసంభవమనిపించసాగింది. నిర్మల్ కుమార్ తన శరీరాన్ని అధీనంలోకి తెచ్చుకుని, ఒక కాలుని పక్కకిచాచి, ఆ బోగీని మరో బోగీతో కలుపుతున్న కప్లింగ్ పై మోపాడు. అలాగే మరో కాలునికూడా దానిపైకి మోపి, నెమ్మదిగా దానిమీదకు చేరుకున్నాడు. అక్కడినుండి పైకి ఎగబ్రాకాడు.

అతను కాళ్లు, చేతులతో కప్పుని బలంగా తన్నిపట్టి మునగాళ్ళపై కూర్చున్నాడు. బాలన్స్ తప్పిపోకుండా కూర్చుని జేబులోంచి టార్చ్ తీసి వెలిగించి వెలుగుని ముందుకి ఫోకస్ చేశాడు.

తనువున్న కంపార్టుమెంట్ కి, ఇంజన్ కి మధ్య ఇంకా రెండు కంపార్టుమెంట్లున్నాయి. ఒకదానికీ, ఇంకొకదానికీ మధ్యనున్న ఖాళీ స్థలాన్ని గుర్తుంచుకుని, టార్చ్ ని ఆర్పి జేబులో పడేసుకున్నాడు.

ఆ వెంటనే అతను ఒక్క ఉదుటన లేచి పిచ్చివాడిలా ఆ తుఫాను వేగాన్ని చీలుస్తూ ముందుకి కప్పుపై పరుగెత్తాడు.

అతను మొదటి కంపార్ట్మెంట్ దాటాడు. రెండవ

కంపార్టుమెంట్ కూడా దాటాడు. ఆ మరుక్షణం అతను థమ్మని ఇంజన్ వెనక భాగంలో వున్న బొగ్గులపై పడ్డాడు.

నిర్మల్ కుమార్ శరీరం, వేదనతోనూ, బాధతోనూ జలదరించింది. అయినా ఆ బాధను లెక్క చేయక అతను తల పైకెత్తాడు.

ముగ్గురు వ్యక్తులు ఆశ్చర్యంగా అతని కేసి విస్ఫారిత నేత్రాలతో చూస్తున్నారు.

ముగ్గురిలో ఒకతను డ్రయివర్. రెండవ అతను ఫైర్ మెన్. మూడవ అతను... మూడవఅతను ఆయుధ ధారి అయిన హాంగేరియన్ గార్డు. ఆ ముగ్గురు స్థాణువుల్లా నిర్మల్ కుమార్ కేసి చూడసాగారు.

నిర్మల్ కుమార్ వెంటనే జేబులోంచి రివాల్వర్ తీసి వారి వైపు గురిపెట్టాడు. కాని అతని చేతుల్లోంచి అది జారి బొగ్గులపై ఎక్కడో పడిపోయింది. చలికి బిగుసుకున్న అతని చేతుల్లో రివాల్వర్ని గురిపెట్టేంత బలంకూడా లేకుండా పోయింది.

ఆలోగా గార్డ్ తేరుకున్నాడు. అతను వెంటనే తన భుజానికి వేళ్ళాడుతున్న కార్బాయిన్ని చేతుల్లోకి తీసుకుని నిర్మల్ కుమార్ వైపు గురిపెట్టి ట్రిగ్గర్ నొక్కబోయాడు.

ఈలోగా ఫైర్ మెన్ చేతుల్లోవున్న షవల్ బలంగా గార్డ్ తలపై పడింది. మరుక్షణం స్పృహతప్పిన అతని శరీరం క్రిందికి జారింది.

నిర్మల్ కుమార్ నెమ్మదిగా ఆ బొగ్గులపై నుండి లేచాడు. అతని దుస్తులు చాలా చోట్ల చిరిగిపోయాయి. శరీరమంతటా, ముఖంపైనా, బొగ్గుమసి తగిలి ఒక భూతంలా ఉన్నాడతడు.

ఫైర్ మెన్ అతణ్ని చూసి నవ్వటం మొదలుపెట్టాడు. అతను యువకుడు మహావుంటే ఇరవయి ఏళ్ళుంటాయేమో!

"పూర్ ఫెలో!" ఫైర్ మెన్ క్రిందపడి వున్న సిపాయిని

చూపుతూ అన్నాడు.

"కాని;" నిర్మల్ కుమార్ ఆశ్చర్యంగా అడిగాడు. "నీవు నన్నెందుకు రక్షించావు?"

"చూడు మిస్టర్!" ఆ యువకుడు సీరియస్ గా అన్నాడు. "నువ్వెవరయినా కావచ్చు. కాని, ఈ కమ్యూనిస్టు గార్డ్ కంటే మంచివాడవనే నమ్ముతున్నాను. నా శత్రువైనా సరే! ఈ కమ్యూనిస్టు గార్డ్స్ నుండి రక్షించాల్సివస్తే రక్షిస్తాను."

నిర్మల్ కుమార్ ఒకసారి తృప్తిగా నిట్టూర్చాడు.

"నువ్వు రెజిస్టెంస్ మూవ్ మెంట్ మెంబరువా?" ఫైర్ మన్ అడిగాడు.

"అవును;" నిర్మల్ కుమార్ అన్నాడు. "నాకు దాని నాయకునితో సంబంధముంది."

"అంటే జనరల్ సిరోవ్ తోనా?" ఫైర్ మన్ ఆశ్చర్యంగా అన్నాడు.

"అవును."

"మేం నీకేమయినా సహాయం చేయగలమా?"

"మీరు తలచుకుంటే చాలా సహాయం చేయగలరు" అంటూ స్థితిని వివరించాడు.

డ్రయివరూ, ఫైర్ మన్, ఒకరినొకరు ప్రశ్నార్థకంగా చూసుకున్నారు. డ్రయివర్ ఏదో సందేహిస్తున్నాడు.

"నీకు సహాయం చేయడానికి నా కెలాంటి అభ్యంతరము లేదు. కాని, మేము మా ప్రాణాలుకూడా రక్షించుకోవాలి కదా!" చివరకు డ్రయివర్ అన్నాడు.

"అంటే?"

"మే మీ ట్రేన్ ని ఆపామంటే, తరువాత పోలీసులు మమ్మల్ని ఎందుకాగిందని ప్రశ్నిస్తారుకదా?"

"దానికి నేనో వుపాయం చెబుతాను."

"ఏమిటి?"

"ఎవరో మిమ్మలని రివాల్వర్‌తో బెదిరించి ట్రైన్ ఆపించాడనీ, ఆ తరువాత మీ కాళ్ళు చేతులు కట్టేసి దిగి పోయాడని మీరు చెప్పవచ్చు."

"కరెక్ట్, ఈ వుపాయం బాగుంది."

ఫైర్‌మన్ ఇంజన్‌లో ఒకమూల పడివున్న తాడు తీయబోయాడు.

"వద్దు; నావద్ద మరో త్రాడువుంది," అంటూ నిర్మల్ కుమార్, ఎందుకయినా మంచిదని, తనవెంట తెచ్చుకున్న త్రాడుని నడుమునుండి విప్పి వారికిచ్చాడు.

"మీరు ఒకరినొకరు బంధించుకోండి. చలికి నావేళ్ళు కొంకర్లుపోయాయి. సరిగ్గా కట్టలేనేమో!" అన్నాడు.

"రైట్;" అంటూ ఫైర్‌మన్ త్రాడందుకుని మొదలు డ్రయివర్ కాళ్లు, చేతులు కట్టేశాడు. తరువాత తనకాళ్ళను తానే కట్టేసుకున్నాడు. చేతులని నిర్మల్‌కుమార్ కట్టాడు. నిర్మల్‌కుమార్ అప్పటివరకూ తన శరీరాన్ని మంటలలో కాచుకున్నాడు.

ఆ తరువాత నిర్మల్‌కుమార్ డ్రయివర్ చెప్పిన లివర్‌ని ఆపరేట్ చేశాడు. దాంతో ట్రైన్ వేగం తగ్గసాగింది. నిర్మల్‌కుమార్ వారిద్దరికి కృతజ్ఞతలు తెలిపి ఇంజన్ ఫుట్ స్టెప్స్‌పై నిలబడ్డాడు.

ట్రైన్ వేగం బాగా తగ్గింది. తాను సురక్షితంగా దూకగలనని నమ్మకం కలుగ్గానే అతను క్రిందికిదూకి వెనక్కి పరుగెత్తాడు. అతను వెనుక కంపార్ట్‌మెంట్ వద్దకు చేరుకునేసరికి ట్రైన్ నత్తలా పాకుతుంది. ట్రైన్ గార్డ్ ప్రక్కనున్న కంపార్ట్‌మెంట్‌లో అతనికి సిరోవ్ కనిపించాడు. అతని చేతిలో రివాల్వర్ వుంది.

ట్రైన్ ఆగగానే నిర్మల్‌కుమార్ చివరి కంపార్ట్‌మెంట్ వద్దకు చేరుకున్నాడు. అతని చేతుల్లోకి టార్చి, ఒక సుత్తి

వచ్చాయి. టార్చి వెలిగించి, అతను కంపార్ట్‌మెంట్లని కలిపే కంప్లింగ్‌ని ఊడదీశాడు. ఆ తరువాత అతను ఎయిర్ బ్రేక్ కప్లింగ్ పైను త్తితో మోదసాగాడు. రెండునిముషాల వ్యవధిలో వెనుక కంపార్ట్‌మెంట్ మిగిలిన ట్రేన్‌నుండి వేరుపడింది.

సిరోవ్ కూడా క్రిందికి దిగాడు. అతని ఒకచేతిలో ఎటువంటి పరిస్థితినయినా ఎదుర్కొవడానికి సిద్ధంగావున్న రివాల్వరూ, మరో చేతిలో తాళంచెవుల గుత్తివుంది.

నిర్మల్‌కుమార్ సిరోవ్‌కి వెనక్కి వెళ్ళమని చెబుతూ తిరిగి ముందుకి పరుగెత్తాడు. అతను ఇంజన్‌లోకి ప్రవేశించి బ్రేక్ లివర్ ఆపరేట్ చేసి, ట్రేన్ స్టార్ట్ చేసి, అది కొంచెం కదలగానే కిందికి దిగాడు. ఆ ముందుభాగమంతా పల్లంలో వుండటంవల్ల ట్రేన్ వేగం పుంజుకుంది. చూస్తుండగానే అది కనుమరుగయింది.

రైల్వేలైనుపై కేవలం చివరి కంపార్ట్‌మెంట్ మాత్రం నిలిచివుంది. నిర్మల్‌కుమార్ అటుసాగాడు. అతను అక్కడికి చేరుకునేసరికి సిరోవ్ కంపార్ట్‌మెంట్ తాళం తీసి ప్రొఫెసర్‌ని బయటకు దింపాడు.

దొరికిన ఈ అవకాశాన్ని సద్వినియోగం పరచుకోవడానికి అని, అందులోవున్న మిగిలిన ఖైదీలుకూడా బయటకు గెంతి ఇష్టంవచ్చిన వైపుకి పరుగెత్తసాగారు.

తను విడిపించబడటం చూసి మొదట ప్రొఫెసర్ ముఖంపై ఏవిధమైన భావాలు కలుగలేదు. కాని, నెమ్మదిగా పరిస్థితి అతనికి అవగాహన అయి, నిర్మల్‌కుమార్‌ని చూడగానే అతను పసివానిలా ఏడ్చాడు.

ఆ ముగ్గురూ లెవల్ క్రాసింగ్ వైపుకి నడవసాగారు.

వాళ్ళింకా పదడుగులయినా వేయకముందే హాహాకారాలతో కూడిన అరుపులు వినిపించాయి.

"హేయ్! జనరల్ నిర్మల్!" అని అరుస్తూ మేజర్ హేవర్ట్ చేతులూపుతూ వీళ్ళవైపు పరుగెత్తుకొస్తున్నాడు. అతని వెనుకే, అతనిలాగే అరుస్తూ సాండర్, ఇమర్, జాలి యాలు కూడా వస్తున్నారు.

6

ఆ స్థలంనుండి ట్రేన్ వున్న చోటికి చేరుకోవడానికి వారికి రెండుగంటలు పట్టింది. దారిలో ప్రొఫెసర్‌కి, అతని కుమారుడు కూడా విడిపించబడిన విషయాన్ని తెలిపాడు.

ప్రొఫెసర్ ఆనందానికి హద్దులులేకుండాపోయాయి. తన గంభీరాన్ని వదిలి అతను ఆనందంతోనూ, కృతజ్ఞతతోను ప్రతి ఒకరిని కౌగలించుకున్నాడు.

రాత్రంతా ప్రయాణంచేసి రెండవరోజు ఉదయం ఆరు గంటల ప్రాంతంలో నిరోవ్ స్థావరానికి చేరుకున్నారు.

ఈ స్థావరం 'ఆస్ట్రియన్' బార్డర్‌కి పదిమైళ్ళలో వుంది. దట్టంగా మంచుతో కప్పబడిన రోడ్లపై విరామంలేకుండా పధ్నాలుగు గంటలు ప్రయాణంచేసిన తర్వాతగాని వారక్కడికి చేరుకోలేకపోయారు. అక్కడక్కడ మంచువర్షంవల్ల దారి మరింత దుర్గమమయింది. ఎప్పుడు, ఏ క్షణంలో దుర్ఘటన జరుగుతుందోననే భయం ఆవరించింది.

ఆ పధ్నాలుగు గంటలు, ప్రతిఒక్కరిలోనూ, ఉత్కంఠత, పట్టుబడతామేమోననే భయం, చలి, ఆకలి నిద్రలేమి వల్ల బాధపడ్డారు.

ఆ రాత్రంతా స్టీరింగ్ వీల్ ముందు ఒకేఒక వ్యక్తికూర్చున్నాడు. అతను మేజర్ హేవార్ట్! ఆ పధ్నాలుగు గంటల్లో ప్రయాణంచేసిన మూడువందల మైళ్ళ దూరాన్ని ఒక్క మేజర్ హేవార్ట్ డ్రయివ్ చేశాడు.

రాత్రి ఎన్నోమార్లు మేజర్‌ని తప్పుకోమని, తనుడ్రయివ్ చేయాలనుకున్నాడు నిర్మల్‌కుమార్, కాని వెంటనే ఆ

ఆలోచన మానేసేవాడు. మంచుతోనిండి, హేర్‌పిన్ టర్నింగ్స్‌తోవున్న స్థానంలో తాను మేజర్‌లా డ్రయివ్ చేయలేనని అతనికే తెలుసు.

సావరానికి చేరుకోగానే అందరూ సుష్టుగా భోంచేసి ఫైర్‌ప్లేస్ చుట్టూ కూర్చుని "బారాక్" సిప్ చేస్తున్నారు.

"ప్రొఫెసర్ మీరు మీ దేశం చేరగానే మాకోసహాయం చేస్తారా?" సిరోవ్ అడిగాడు.

"ఏమిటి?"

"సెంట్రల్ యూరోప్‌లోని ప్రతివ్యక్తి ఎంతటి దుఃఖ పూరితమయినజీవితాన్నిగడుపుతున్నాడో మీవాళ్ళకి తెలియ చేయండి. మావి బానిస బ్రతుకులని మొత్తం ప్రపంచానికి తెలియచేయండి. రెండువందల ఏళ్ళపాటు బానిసత్వాన్ని అనుభవించిన మీకు, మీ దేశవాసులకు బానిసత్వమంటే ఏమిటో తెలిసివుంటుంది. ప్రతివ్యక్తి తమ బ్రతుకులు ఎలా వున్నా తమ పిల్లలు, ఆ పిల్లల పిల్లలు ఈ బానిసత్వంనుండి విముక్తి పొంది స్వేచ్ఛావాయువులు పీల్చాలని ఆశిస్తున్నాడని చెప్పండి. సామ్యవాదమంటూ రష్యనులు మాపైజరుపుతున్న అత్యాచారాన్ని కూడా మీరు చూశారు. మీరు చూసిందేమిటో ప్రపంచానికి తెలియచేయండి."

సిరోవ్ ఆగాడు. ఉద్వేగంతో అతనిముఖం వెలిగిపోతుండటం గమనించాడు నిర్మల్‌కుమార్.

"యూ ఆర్ కరెక్ట్;" ప్రొఫెసర్ అన్నాడు.

అక్కడున్న వాళ్ళందరి ముఖాల్లోను విషాదచ్ఛాయలు క్రమ్ముకున్నాయి. అందరూ బరువుగా నిట్టూర్చారు.

7

పైన కిటికీదగ్గ కూర్చుని కాపలాకాస్తున్న ఇమర్ పరుగున వచ్చాడు.

"ఏమయింది?" మేజర్ హేవార్డ్ కంగారుగా అడిగాడు.

"మన ఈ స్థావరం విషయం ఎలాగో పోలీసులకి తెలిసింది. మూడు మిలిటరీ ట్రక్కులు ఇటువైపు వస్తున్నాయి," ఇమర్ వగరుస్తూ అన్నాడు.

అందరూ వులికిపడి లేచి నిలబడ్డారు.

"నీవు చూశావా వాళ్ళని?" సిరోవ్ అడిగాడు.

"యస్" ఇమర్ గబగబా అన్నాడు. "నేను పైన కిటికీవద్ద కూర్చుని బైనాక్యులర్స్‌తో చుట్టూ పరికిస్తున్నాను. అనుకోకుండానే వాళ్ళు నాకంటబడ్డారు."

"వాళ్ళింకా ఎంతదూరంలో వున్నారు?"

"ఇంకా అరమైలు దూరంలో వుండవచ్చు."

"పరుగెత్తండి" మేజర్ హేవార్డ్ వెంటనే అన్నాడు. "అందరూ వెళ్ళి ట్రక్‌లో కూర్చోండి. సాండర్ నువ్వు డ్రయివింగ్ సీటులో కూర్చో. ఇంజన్ స్టార్ట్ చేసివుంచు."

అందరూ బయటకు పరుగెత్తారు.

మేజర్ హేవార్డ్ లోపలకు వెళ్ళాడు.

అందరిలాగే నిర్మల్ కుమార్ కూడా బయటకు పరుగెత్తాడు. కాని అంతలోనే ఏదో ఆలోచించి ఆగిపోయాడు. అతను ఇమర్ చేతిలోంచి బైనాక్యులర్స్ అందుకుని పైకిపరుగెత్తాడు.

పూర్తిగా పైకి టెర్రెస్ పైకి చేరుకుని బైనాక్యులర్స్‌తో చుట్టూ పరికించాడు..

దూరంగా మంచులో అతనికి ఒక పచ్చరంగు ట్రక్ అగుపించింది. ఆ వెనుక ఒక తెల్లరంగు ట్రక్ వుంది. అందులో సైనికులు నిండివున్నారు. ప్రతి ఒక్కరి చేతిలోనూ, కార్బాయిన్‌గాని ఆటోమెటిక్ రైఫిల్స్‌గాని వున్నాయి. ఆ వెనుక వస్తున్న వాహనాన్ని చూసి నిర్మల్ కుమార్ నోరు తెరిచాడు.

అది మిలిటరీ టాంక్.

నిర్మల్‌కుమార్ క్రిందకు పరుగెత్తాడు. క్రింద అతనికి హేవార్డ్ అగుపించాడు. అతని ఒకచేతిలో మిషిన్‌గన్, మరో చేతిలో ఒక బ్యాగ్ వుంది.

"వాళ్ళు టాంక్‌తో వస్తున్నారు" నిర్మల్‌కుమార్ అన్నాడు.

"వాట్?!" మేజర్ వులికిపడ్డాడు.

"యస్."

"ఆ గదిలో మిషిన్‌గన్, బుల్లెట్ బెల్ట్స్ వున్నాయి తీసుకురండి." ఒకవైపు చూపుతూ అన్నాడు మేజర్.

నిర్మల్ ఒక్క అంగలో అవి తీసుకువచ్చాడు.

ఇద్దరూ పరుగెడుతూ బయటకువచ్చి ట్రక్‌లో కూర్చున్నారు. "సాండర్; ట్రక్ స్టార్టుచేయి" మేజర్ అన్నాడు.

"ఇది స్టార్ట్ అవడంలేదు," సాండర్ నిస్పృహతో అన్నాడు.

మేజర్ డ్రయివింగ్ సీటువైపు వెళ్ళాడు. "బయటకు రా!" సాండర్‌ని చూసి అన్నాడు.

సాండర్ బయటకురాగానే అతను డ్రయివింగ్ సీటులో కూర్చున్నాడు. ఎంత ప్రయత్నించినా ట్రక్ స్టార్ట్ అవడం లేదు.

అందరూ ఆతురతతో అతణ్ని చూస్తున్నారు.

"ఊఁహుఁ!" చివర కతనుకూడా నిరాశతో అన్నాడు.

"ప్రాణంకోసం పరుగెత్తండి," అంటూ బయటకు దూకాడు. అతణ్ని మిగిలినవారందరూ అనుసరించారు.

"బ్రిడ్జివైపుకు పరుగెత్తండి," తాను ముందు అటు పరుగెత్తుతూనే అన్నాడు మేజర్.

పోలీసుదళం ఇంకా వారి కంటబడటంలేదు.

అందరూ వంతెనను దాటారు.

అప్పుడే పోలీసుల ట్రక్కులు ఆ స్థావరం ప్రక్కనున్న రోడ్డుపై కనుపించాయి.

"మీరందరూ నేరుగా ఈ రోడ్డువెంట బార్డర్ వైపు వెళ్ళండి," మేజర్ అన్నాడు.

"మరి మీ విషయం," నిర్మల్ కుమార్ అడిగాడు.

"ఆర్గ్యుమెంట్స్ వద్దు" మేజర్ గంభీరంగా అన్నాడు.

"నేను చెప్పినట్లు వినండి. సిరోవ్ కి దారి తెలుసు. ఊఁ! తర్కానికి ఇది సమయం కాదు."

"కాని, మీరిక్కడ ఏం చేస్తారు?"

"శత్రువులు; మీ వెనుక రాకుండా వాళ్ళని ఎదిరిస్తాను."

"ఈపని మీరొక్కరే చేయలేరు. నేనూ ఇక్కడ ఉంటాను," నిర్మల్ కుమార్ ధృఢంగా అన్నాడు.

"మూర్ఖంగా ప్రవర్తించక; నేను ఒక్కణ్ణే వాళ్ళని ఆపగలను. ఈ బేగ్ లో కావలిసినంత మందుగుండు సామగ్రి ఉంది. బాంబులతో ఈ వంతెనను కూల్చేస్తాను."

"నెవర్; ఈపని మీరొక్కరే చేయలేరు."

"అంటే ఇద్దరు చేయగలరంటారా?"

"యస్;"

"ఆల్ రైట్;" మేజర్ హేవార్త్ అన్నాడు. "ఆ మిషిన్ గన్ ఇమర్ కి ఇవ్వండి. అతను నాతో వుంటాడు."

ఇమర్ ముఖంలో సంతోషచ్ఛాయలు ఉద్భవించాయి.

"కాని..."

"షటప్! డూ ఆజ్ ఐ సే" అరిచాడు మేజర్.

నిర్మల్ కుమార్ తన చేతిలోని మిషిన్ గన్ ని ఇమర్ కి అందించాడు. ఇమర్ దాన్నందుకుని ధృఢంగా మేజర్ ప్రక్కగా నిలబడ్డాడు.

"ఊఁ వెళ్ళండి."

మనస్సు ఒప్పుకోకున్నా అందరూ ముందుకిసాగిపోయారు.

నిర్మల్ కుమార్ ఇంకా సందేహిస్తూ అక్కడే నిలబడ్డాడు.

"మిస్టర్! వెళ్ళండి" మేజర్ అన్నాడు.

"నన్ను అయిదు నిముషాలు ఇక్కడ ఉండనివ్వండి. తరువాత పరుగెత్తి వాళ్ళని చేరుకుంటాను" నిర్మల్ కుమార్ అభ్యర్థిస్తున్నట్లుగా అన్నాడు.

"అయిదు నిముషాల్లో మీరేం చేయగలరు?"

"మీరు వంతెనను కూల్చడానికి బాంబులు బిగించే లోపల నేను వారిని ఎదిరించగలను."

మేజర్ ఇంకేమీ మాట్లాడలేదు. అతను తన మిషిన్ గన్‌ని నిర్మల్ కుమార్‌కి అందించి ఇమర్‌కి సైగ చేశాడు. ఇమర్ తన గన్‌ని నిర్మల్ కుమార్ కాళ్ళవద్ద పెట్టి మేజర్ వెంట సాగాడు.

నిర్మల్ కుమార్ బైనాక్యులర్స్ కళ్ళముందుంచుకుని తాము వదిలివచ్చిన బిల్డింగ్ వైపు చూశాడు.

కర్నల్ హీండ్స్ ట్రక్‌లోంచి బయటకు దూకాడు. అతనొకసారి ఇంటిముందున్న ట్రక్‌కేసి చూసి టాంక్ వద్దకు వెళ్ళి ఏదో ఆదేశించాడు.

తెల్ల ట్రక్‌లోంచి సైనికులు బయటకు దూకుతున్నారు. టాంక్ ఇంకా ముందుకివచ్చి బిల్డింగ్ ఎదురుగా ఆగింది. టాంకుకున్న ఫిరంగిని భవనంవైపు తిప్పారు సైనికులు. ఆ తరువాత ఒకటి తర్వాత ఒకటిగా ఫిరంగి గుళ్ళు భవనంపై కురింపసాగాయి. చూస్తుండగానే భవనం నేలమట్టమయింది.

కొందరు సైనికులతో కలిసి కర్నల్ హీండ్స్ నేలమట్టమయిన భవనంవైపు నడిచాడు.

ఇక్కడ మేజర్ హోవార్త్, ఇమర్‌లు వంతెన క్రింద మందుగుండు పరుస్తున్నారు.

నిర్మల్ కుమార్ తిరిగి భవనంవైపుకి చూడసాగాడు. రెండు నిముషాల తర్వాత కర్నల్ హీండ్స్ భవనం ప్రక్కనుండి

తప్పుకున్నాడు. అప్పుడే ఒక సైనికుడు వంతెన వైపుండే రోడ్డుపై మంచులోవున్న అడుగులవైపు కర్నల్ దృష్టిని మళ్ళించాడు.

వీళ్ళు తప్పుకున్నారని కర్నల్ హీడ్స్ అర్థం చేసుకున్నాడు. అతను గబగబా తన మనుష్యులకు ఆదేశాలివ్వసాగాడు.

బైనాక్యులర్స్‌లో చూస్తున్న నిర్మల్ కుమార్‌కి అతని నోరు, చేతులు కదలడం కనిపిస్తున్నాయి.

అందరూ వెంటనే ట్రక్కులవైపు చేరుకున్నారు. తిరిగి ఆ ట్రక్‌లు వంతెనవైపు సాగాయి. ఆ వంతెన ముప్ఫయి అడుగుల వెడల్పుతో ఒక కాలువపై నిర్మింపబడి వుంది.

ఇమర్, మేజర్‌లు వంతెనవద్ద నుండి తప్పుకున్నారు. మేజర్ ఒక తీగను నేలపై పరుస్తూ వచ్చాడు. అతను తీగెను నిర్మల్ కుమార్ ప్రక్కగా పోనిచ్చి, వెనుకనున్న చెట్ల గుంపులోకి వెళ్ళి అక్కడవున్న హేండిల్‌కి కనెక్షన్ ఇచ్చాడు. ఆ వెంటనే ఇమర్ హేండిల్ వద్ద కూర్చున్నాడు.

మేజర్ హోవార్త్ ముందుకివచ్చి నిర్మల్ చేతుల్లోంచి రెండు మిషీన్‌గన్లను బలవంతంగా లాక్కున్నాడు.

"ఫర్ గాడ్ సేక్, మీరిక వెంటనే వెళ్ళి వాళ్ళని కలుసుకోండి" మేజర్ అన్నాడు.

"మీరు నన్నిక్కడ ఎందుకు ఉండనీయరు?"

"ఇక్కడ రెండే ఆయుధాలున్నాయి. మూడవమనిషి చేసేదేముంది?"

"ఇమర్‌ని వెళ్ళనీయండి. అతను పసివాడు. జీవితాన్ని అనుభవించాల్సినవాడు."

"నో, అలా వీల్లేదు" మేజర్ దృఢంగా అన్నాడు.

"ఎందుకు?"

"మీరు నాకు అతిథులు. అంతేకాదు ఇమర్ నా కుమా

రుడు" మేజర్ మెల్లగా అన్నాడు.

"వాట్?"

అప్పటికే టాంక్ వంతెన మీదకి చేరుకుంది. ఇమర్ హాండిల్ తిప్పాడు. భయంకరమయిన విస్ఫోటంతో వంతెన గాల్లోకి లేచిపోయింది. టాంక్ బరువుగా క్రింద వాగులోకి పడిపోయింది.

"నిర్మల్ కుమార్; ప్లీజ్! పరుగెత్తండి" మేజర్ అన్నాడు.

నిర్మల్ కుమార్ స్తబ్దుడయి నిలుచుండిపోయాడు.

ఇద్దరు సైనికులు వాగులోకి దిగి టాంక్ పైకి ఎక్కారు. ఈసారి ఇమర్ చేతులోని మిషిన్ గన్ నిప్పులు కక్కింది. ఆ ఇరువురూ అరుస్తూ వాగులో పడ్డారు.

అప్పుడే ఒక హాండ్ గ్రెనేడ్ విసురుగా వచ్చి ఇమర్ కి కొద్ది దూరంలో పడి పేలింది. దాంతో పాటే మంచు గడ్డలు పైకిలేచి నలువైపులా చిమ్మాయి.

"మిస్టర్ నిర్మల్ కుమార్!" మేజర్ హేవార్త్ అన్నాడు. "మీరిక్కడ వుంటే మాకేమీ తోచదు. మేం దృఢంగా శత్రువులను ఎదిరించలేము. అంతేకాదు, మీరులేకుండా వృద్ధుడయిన ప్రొఫెసర్ బార్డర్ క్రాస్ చేయలేడు. ఆ వృద్ధుని పైనైనా దయతలచి వెళ్ళండి."

ఉండివుండి ఇమర్ చేతిలోని మిషిన్ గన్ "రెట్, రెట్, రెట్" అని శబ్దంచేస్తూ నిప్పులు కురిపిస్తూంది.

అటునుండికూడా వరుసగా హాండ్ గ్రెనేడ్స్ విసరబడుతున్నాయి. కర్నల్ కింకా వాళ్ళున్న సరయిన పొజిషన్ తెలియనట్లుంది.

మేజర్ హేవార్త్ అర్థిస్తున్నట్లుగా నిర్మల్ కుమార్ వైపు చూశాడు.

తనకిదేమీ పట్టనట్లు ఇమర్ శత్రువులని నాశనం చేయ డంలో నిమగ్నుడయి వున్నాడు.

నిర్మల్ కుమార్ తనచేయి మేజర్ వైపు చాపాడు.

మేజర్ అతనితో చేయికలుపుతూ "గుడ్ లక్ మైబాయ్!" అన్నాడు.

చివరిసారిగా ఇమర్ వైపు దృష్టి సారించి, ఉదాసీన మయిన మనస్సుతో భారంగా బార్డర్ వైపు పరుగెత్తాడు నిర్మల్ కుమార్.

—: అయిపోయింది :—